ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేషిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక

సుఫల అక్షరం

తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం




ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

TUESDAY 06TH JANUARY 2026 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 277 COST : 3\- KHAMMAM, TELANGANA

మంగళవారం 06 జనవరి 2026 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 277 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## అమెరికా దాడితో 40మంది పౌరుల మృతి

- వెనెజువెలా అధికార వర్గాలు వెల్లడి

వాషింగ్టన్,జనవరి5 వెనెజువెలాపై అమెరికా సైన్యం చేసిన దాడిలో కనీసం 40 మంది ప్రాణాలు కోల్పోయినట్లుగా వెనెజువెలాకు చెందిన ఓ సీనియర్ అధికారి వెల్లడించారు. మృతుల్లో సైనికులతో పాటు సాధారణ పౌరులు కూడా ఉన్నారని చెప్పారు. వెనెజువెలాపై భారీ దాడి అనంతరం అధ్యక్షుడు నికోలస్ మదురో, ఆయన సతీమణి సిలియా ఫ్లోరెస్‌ను అదుపులోకి తీసుకున్నట్లుగా పేర్కొన్నారు. కాగా, వెనెజువెలాపై చేసిన దాడిలో తమవైపు ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వెల్లడించారు.

## అమెరికా ఉపాధ్యక్షుడు వాన్స్ నివాసంపై దాడి

వాషింగ్టన్,జనవరి5(అక్షరం న్యూస్)

అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ నివాసంపై దాడి జరిగింది. ఒహాయోలోని ఆయన నివాసంపై సోమవారంనాడు ఈ దాడి జరిగింది. ఈ ఘటనకు సంబంధించి ఒక వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. దాడి జరిగిన సమయంలో జేడీ వాన్స్, ఆయన కుటుంబ సభ్యులు ఇంట్లో లేరని మీడియా కథనాలు వెల్లడించాయి. ఈ దాడిలో ఆయన ఇంటి అద్దాలు పగిలాయి. వాన్స్, ఆయన కుటుంబ సభ్యులను లక్ష్యంగా చేసుకుని ఈ దాడి చేశారా, వేరే కారణం ఏదైనా ఉందా అనే దానిపై విచారణ జరుగుతోంది. ఈ ఘటనపై ఉపాధ్యక్షుడు కానీ, వైట్ హౌస్ కానీ వెంటనే స్పందించలేదు.

## దేవుడిని కూడా వదలకపోవడం దారుణం

### శబరిమల బంగారం మాయం కేసులో సుప్రీం వ్యాఖ్య

న్యూఢిల్లీ,జనవరి5 శబరిమల బంగారం తాపడాల కేసులో సోమవారం సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. దేవుడినీ వదిలిపెట్టలేదంటూ ట్రావెన్‌కోర్ దేవస్వమ్ బోర్డు మాజీ సభ్యుడు శంకర్‌దాస్ పిటిషన్‌ను కొట్టివేసింది. కనీసం దేవుడు, ఆలయం జోలికివెళ్లకుండా ఉండాల్సిందని ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ కేసులో శంకర్‌దాస్ కూడా బాధ్యులేనని పేర్కొంది. ప్రముఖ శబరిమల ఆలయంలో బంగారం అదృశ్యం వ్యవహారంపై దర్యాప్తు జరుగుతోంది. 2019లో బంగారం పూత పూసిన రాగి రేకులను ఎలక్ట్రో ప్లేటింగ్ కోసం స్మార్ట్ క్రియేషన్స్ సంస్థకు అప్పగించారని కేరళ హైకోర్టుకు సిట్ వెల్లడించింది. ఆ ప్లేట్ల మొత్తం బరువు 42.100 కేజీలు కాగా ఎలక్ట్రోప్లేట్రింగ్ ప్రక్రియ పూర్తయిన తర్వాత వాటిపై ఉండే బంగారంలో కొంత అదృశ్యమైంది. ఈ కేసులో ప్రధాన నిందితుడు ఉన్నికృష్ణన్ పొట్టి దానిని ప్రైవేటుగా

➤ మిగతా 2వ పేజిలో..

## త్వరలోనే హెల్త్ కార్డులు

- మరో 8 ఆస్పత్రుల్లో ఎంఆర్ఐలు,485 వెంటిలేటర్లు
- ఇంకో 73 డయాలసిస్ కేంద్రాలు మంత్రి దామోదర నరసింహ



హైదరాబాద్, జనవరి 5 హెల్త్ కార్డుల కోసం టెండర్లు పిలిచామని, వాటిని త్వరలోనే జారీ చేయనున్నామని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. నిమ్స్‌లో 813 పోస్టుల భర్తీకి నిర్ణయం తీసుకున్నామని, నియామక ప్రక్రియ ఫైలు ఆర్థిక శాఖకు చేరిందని, అనుమతి రాగానే నియామకాలు చేపడతామని వెల్లడించారు. పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఆయన జవాబు ఇచ్చారు. రూ.192 కోట్లతో మార్చినాటికి మహబూబ్‌నగర్, సూర్యాపేట్, నిజామాబాద్, నల్గొండ, సిద్దిపేట్, నిలోఫర్‌తోపాటు ఉస్మానియా, గాంధీ ఆస్పత్రుల్లో అదనంగా

➤ మిగతా 2వ పేజిలో..

# కూర్చుని మాట్లాడుకోండి!

- గోదావరి జలాల వివాదాన్ని మధ్యవర్తిత్వంతో పరిష్కరించుకోండి
- తెలంగాణ, ఏపీలకు సుప్రీంకోర్టు సూచన
- వరద జలాల పేరుతో ఏపీ అక్రమంగా 200 టీఎంసీలు తరలించే యత్నం
- ఈ నెల 2నే కేంద్రం హై పవర్ కమిటీని ఏర్పాటు చేసింది.. 3 నెలల్లో నివేదిక
- అప్పటివరకు స్టే ఇవ్వండి: తెలంగాణ
- నిబంధనల మేరకే పోలవరం- నల్లమల సాగర్ ప్రాజెక్టు.. ఏపీ వాదనలు
- జల వివాదాల పరిష్కారానికి 3 మార్గాలు సూచించిన ధర్మాసనం.. 12కు వాయిదా



న్యూఢిల్లీ, జనవరి 5 అక్షరం న్యూస్)

తెలుగు రాష్ట్రాల మధ్య నెలకొన్న గోదావరి జలాల వివాదాన్ని న్యాయ పోరాటాల కంటే సామరస్యపూర్వకంగా, మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకోవడమే ఉత్తమమని సుప్రీంకోర్టు పేర్కొంది. లేదంటే రాజ్యాంగంలోని ఆర్టికల్ 131 కింద సివిల్ సూట్ దాఖలు చేయాలని తెలంగాణకు సూచించింది. రెండు రాష్ట్రాల మధ్య జల వివాదాల పరిష్కారానికి కేంద్రం హైపవర్ కమిటీని వేసినందున.. దానిముందే అభ్యంతరాలు చెప్పుకొంటే సరిపోతుందని స్పష్టం చేసింది. పోలవరం ప్రాజెక్టును అనుసంధానిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధంగా 'పోలవరం- నల్లమల సాగర్' ప్రాజెక్టును నిర్మించాలని చూస్తోందంటూ తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన రిట్ పిటిషన్ (సివిల్)ను సోమవారం సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జాయ్‌మాల్యా బాగ్చీలతో కూడిన ధర్మాసనం విచారించింది. తెలంగాణ తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ మనుసింఘ్వీ, రాష్ట్ర అడ్వకేట్ జనరల్ సుదర్శన్‌రెడ్డి, ఆంధ్రప్రదేశ్ తరఫున సీనియర్ న్యాయవాదులు ముకుల్ రోహత్గీ, జైదీప్ గుప్తా హాజరయ్యారు. అభిషేక్ సింఘ్వీ వాదనలు వినిపిస్తూ.. వరద జలాల

➤ మిగతా 2వ పేజిలో..



## ప్రధాని మోడీతో యోగి భేటీ

### యూపీ రాజకీయాలపైనే ఇరునేతల చర్చలు?

న్యూఢిల్లీ,జనవరి5(( అక్షరం న్యూస్)

ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ని ఆయన నివాసంలో సోమవారంనాడు కలుసుకున్నారు. ప్రధానంగా యూపి రాజకీయాలపైనే వీరిద్దరు చర్చించినట్లు తెలుస్తోంది. ఉత్తరప్రదేశ్ మంత్రివర్గ విస్తరణ, 2027లో జరుగనున్న యూపీ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన అంశాలపై ఈ సమావేశంలో ఇరువురు చర్చించారు. ఉత్తరప్రదేశ్ అభివృద్ధి ప్రణాళికలు, రాబోయే ఎన్నికల్లో అనుసరించాల్సిన రాజకీయ వ్యూహాలపై కూడా ఉభయ నేతలు చర్చించినట్టు తెలుస్తోంది. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాను కూడా యోగి ఆదిత్యనాథ్ కలుసుకుంటారు. ఉత్తరప్రదేశ్‌లో మంత్రివర్గ విస్తరణ జరుగునుందనే ఊహాగానాలు బలంగా వినిపిస్తున్న నేపథ్యంలో యోగి ఆదిత్యనాథ్ ఢిల్లీలో పర్యటించడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఉత్తరప్రదేశ్ బీజేపీ నూతన అధ్యక్షుడిగా పంకజ్ చౌదరిని ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దీంతో రాష్ట్ర మంత్రిమండలి విస్తరణ,

➤ మిగతా 2వ పేజిలో..

## తెలంగాణలో విద్యావ్యవస్థ చిన్నాభిన్నం

- నాటి బిఆర్ఎస్, నేటి కాంగ్రెస్ విధానాలే కారణం
- ఎబివిపి మహాసభల్లో కేంద్రమంత్రి బండి సంజయ్

హైదరాబాద్,జనవరి5 (అక్షరం న్యూస్)

బీఆర్ ఎస్ పదేళ్ల పాలనలో, కాంగ్రెస్ రెండేళ్ల పాలన ఫలితంగా తెలంగాణలో ప్రభుత్వ విద్యా వ్యవస్థ చిన్నాభిన్నమైందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పాలనలో 6 వేల స్కూల్స్ మూసివేస్తే కాంగ్రెస్ పాలనలో వాటిని తెరవకపోగా ఒక్క ఏడాదిలోనే 1500 స్కూల్స్ మూసివేశారని చెప్పారు. ప్రతి విద్యార్థికి 5 లక్షల భరోసా కార్డు ఇస్తామని గాలికొదిలేశారని, ఫీజు రీయంబర్స్ మెంట్ రాక కాలేజీలు మూతపడుతున్నా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఫీజు రీయంబర్స్ మెంట్ కోసం తాము మద్దతిచ్చినా కొన్ని కాలేజీ యాజమాన్యాలు మాత్రం ప్రభుత్వానికి భయపడి రాజీ పడుతున్నాయన్నారు. ఫీజు రీయంబర్స్ మెంట్ విషయంలో విద్యార్థులను ఇబ్బంది పెడితే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. రాష్ట్రంలో విద్యా సమస్యలపై ఏబీవీపీ చేస్తున్న ఉద్యమాలు ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్ శంషాబాద్ లోని ఎస్సాస్సార్ కన్వెన్షన్ లో సోమవారం ఏబీవీపీ 44వ రాష్ట్ర మహాసభలకు కేంద్ర మంత్రి బండి సంజయ్ హాజరయ్యారు. ఈ సభలకు రాష్ట్ర విద్యార్థి పరిషత్

➤ మిగతా 2వ పేజిలో..

## వ్యక్తిగా వెళుతున్నా.. శక్తిగా తిరిగి వస్తా

- బిఆర్ఎస్‌లో అంతర్గత ప్రజాస్వామ్యం లేదు
- ప్రశ్నిస్తే..కారణం లేకుండా బయటకు పంపారు
- హరీష్ రావు అవినీతికి అంతు లేదు
- సిద్దిపేట తదితర కలెక్టరేట్లు ఒక్క వానకే కూలాయి
- కింది నాయకులు దురాగతాలను పట్టించుకోని కెసిఆర్
- ఇదే నాచివరి ప్రసంగం అంటూ మండలిలో భావోద్వేగంతో కన్నీరు
- కొత్త రాజకీయ వేదిక రాబోతోందంటూ పార్టీపై కవిత వెల్లడి



హైదరాబాద్,జనవరి5( ( (అక్షరం న్యూస్) బిఆర్ఎస్ పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం లేదని

➤ మిగతా 2వ పేజిలో..

# తెలంగాణలో విద్యావ్యవస్థ చిన్నాభిన్నం

➢ మొదటి పేజి తరువాయి

అధ్యక్షులు హెచ్ సీయూ ప్రొఫెసర్ రావుల క్రిష్ణ, కార్యదర్శి రాంబాబు, కర్నె రామచందర్, గీతాసింగ్, భీమనపల్లి శ్రీకాంత్ హాజరైన ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా పానగల్ కు చెందిన సామాజిక కార్యకర్త, హెచ్ఐవీ బాధితులకు, వారి పిల్లలకు అనేక రకాలుగా సేవలందిస్తున్న భీమనపల్లి శ్రీకాంత్ కు 'జనమంచి గౌరీశంకర్ జీ యువ పురస్కార్ ను' కేంద్ర మంత్రి అందజేశారు. అనంతరం మహాసభలను ఉద్దేశించి బండి సంజయ్ ప్రసంగం చేశారు.

ఏబీవీపీ 44వ రాష్ట్ర మహాసభల సందర్భంగా 'జనమంచి గౌరీశంకర్ జీ' యువ పురస్కార్ కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉంది. జనమంచి గౌరీశంకర్ జీ వ్యక్తి. విద్యార్థులకు ఐకాన్. ఇంటిపేరును సార్థకం చేసుకున్న జనం మనిషి గౌరీజీ. ఏబీవీపీయే ఆయన జీవితం. బాల్యం నుండి చనిపోయేదాకా ఏబీవీపీకే సిద్దాంతాలకే అంకితమైన నాయకుడు. ఉమ్మడి ఏపీలో విద్యార్థి పరిషత్ ను అంచెలంచెలుగా ఎదిగేలా చేసిన వ్యక్తి గౌరీజీ. విద్యార్థి నాయకులకు శిక్షణ కార్యక్రమాలకు అధిక ప్రాధాన్యం ఇచ్చారు. క్యాపిటేషన్ ఫీజులకు వ్యతిరేకంగా, విద్యా రంగ సమస్యల పరిష్కారం కోసం అనేక రూపాల్లో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహించారు. 1983లో నక్సల్స్‌కు వ్యతిరేకంగా తొలి ఉద్యమం ప్రారంభించిన ఏబీవీపీ నాయకుడు గౌరీశంకర్ జీ. ఉగ్రవాదంపై కూడా విద్యార్థులను చైతన్యం చేశారు. ఆర్టికల్ 370 రద్దు, అయోధ్యలో రామ మందిర నిర్మాణం కోసం పోరాడారని బండి సంజయ్ గుర్తు చేశారు. ఏబీవీపీ కార్యకర్తలు, బీజేపీ నాయకులు, జనసంఘ్ నాయకులు మాత్రమే 370 ఆర్టికల్ కోసం పోరాడారు. శ్యామాప్రసాద్ ముఖర్జీ వంటి వారు బలిదానం చేశారు. వారి త్యాగాలు వృధా పోకూడదనే మోదీ ప్రభుత్వం 370 ఆర్టికల్ ను రద్దు చేశారు. అట్లాగే అయోధ్య రామమందిరంలో కరసేవకుల త్యాగాలు, బలిదానాలు వృధా కావొద్దని రామ మందిరాన్ని నిర్మించిన ఘనత మోదీ ప్రభుత్వానిదేనని అన్నారు. ఈ దేశంలో ఎలాంటి సమాజం నిర్మాణం కావాలో ఒక్కసారి ఆలోచించాలని కోరుతున్నా. పదేళ్ల బీఆర్ఎస్, రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో క్లాస్ రూముల్లో చీకటి రాజ్యమేలుతోంది. స్కూళ్లో టీచర్ లేడు. టాయిలెట్లు లేవు. బెంచ్ లు లేవు. అయినా ఈ ప్రభుత్వానికి సిగ్గు కూడా లేదు. ఒక ప్రభుత్వం విఫలమైతే ఒక ఎన్నిక పోతుంది. విద్య విఫలమైతే ? ఒక తరం పోతుంది! కాంగ్రెస్ రెండేళ్ల పాలనతో రెండు తరాలు నష్టపోయేంతగా విద్యా వ్యవస్థ ఛిన్నాభిన్నమైందని అన్నారు. కాంగ్రెస్ ను గెలిపించిన పాపానికి వేలాది టీచర్ పోస్టులు ఇంకా ఖాళీగా ఉన్నాయి. స్కావెంజర్స్ లేక ఊడ్చేవాడు లేక స్కూళ్లు అల్లాడుతున్నాయి. టీచర్లు, సౌకర్యాల్లేక పోవడంతో ఒక్క ఏడాదిలోనే (2024-25 విద్యా సంవత్సరంలో) రాష్ట్రంలో 2 వేల 81 ప్రభుత్వ పాఠశాలల్లో ఒక్క విద్యార్థి కూడా చేరలేదు. బీఆర్ఎస్ పాలనలో మూసివేసిన 6 వేల పాఠశాలలను తెరిపిస్తామని ప్రగల్భాలు పలికిన కాంగ్రెస్ పార్టీ?అధికారంలోకి వచ్చాక ఆ పని చేయకపోగా.. దాదాపు 1500 స్కూల్స్ ను మూసివేశారు. ప్రతి విద్యార్థికి 5 లక్షల భరోసా కార్డు ఇస్తామన్నారు.

# వ్యక్తిగా వెళుతున్నా.. శక్తిగా తిరిగి వస్తా

➢ మొదటి పేజి తరువాయి

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్‌పై కక్షతో బిజెపి నన్ను జైలులో పెట్టించిందని ఆరోపించారు. శాసనమండలిలో ఇదే తన చివరి ప్రసం గం అంటూ మాట్లాడిన ఎమ్మెల్సీ కవిత.. సంచల న కామెంట్స్ చేశారు. ఒక వ్యక్తిగా బయటకు వెళ్తున్నానని.. బలమైన శక్తిగా మళ్లీ చట్ట సభల్లోకి వస్తానంటూ కవిత శపథం చేశారు. తన రాజీనామాను ఆమోదిం చాలంటూ మండలి ఛైర్మన్‌కు కవిత విజ్ఞప్తి చేశారు. సెప్టెంబర్ 3న ఛైర్మన్ ఫార్మాట్‌లో రాజీనామా చేశానని తెలిపారు. సోమవారం నాడు తెలంగాణ శాసనమండలి సమావేశాలకు కవిత హాజరయ్యారు. ఈ సందర్భం గా ప్రసంగించిన ఆమె.. ఇదే తన చివరి ప్రసంగం అంటూ కన్నీరు పెట్టుకున్నారు. ఇదేసమయంలో తన రాజకీయ భవిష్యత్‌పై, తాను ఎదుర్కొన్న పరిస్థితులపై, బీఆర్ఎస్ పార్టీపై హాట్ కామెంట్స్ చేశారు. బీఆర్ఎస్ పార్టీపై ఊహించని రీతిలో విరుచుకు పడ్డారు కవిత. తన కింద నాయకులు చేస్తోన్న దురాగతాలను కేసీఆర్ గమనించడం లేదన్నారు. టీఆర్ఎస్ పేరును బీఆర్ఎస్‌గా మార్చటాన్ని తాను అంగీకరించ లేదన్నారు. తెలంగాణలో ఏం సాధించిందని.. బీఆర్ఎస్ జాతీయ రాజకీయాలకు వెళ్లిందంటూ తీవ్ర వ్యాఖ్యలతో విరుచుకుపడ్డారు. బీజేపీ తనను జైలుకు పంపితే.. బీఆర్ఎస్ నాయకులు తనకు అండగా నిలవలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఒంటరిగా మూడేళ్లు ఈడీతో తాను పోరాటం చేశానన్నారు. పార్టీ అధినేత కేసీఆర్‌ను విమర్శిస్తే పెద్ద నాయకులు ఎందుకు మాట్లాడటం లేదంటూ కవిత సూటిగా ప్రశ్నించారు. కేసీఆర్‌ను కాపాడుకోలేని పార్టీ ఉంటే ఎంత? పోతే ఎంత? అని అన్నారు. హరీష్ రావు అవినీతి పరుడంటూ కవిత ఉద్ఘాటించారు. బీఆర్ఎస్ పార్టీ రాజ్యాంగం పెద్ద జోక్ అని సెటైర్లు వేశారు. పార్టీ నడిపే పద్ధతి ఇది కాదని.. నైతికత లేని పార్టీ బీఆర్ఎస్ అంటూ శాసనమండలి సాక్షిగా దుమ్మెత్తిపోశారు. కనీసం సంజాయిషీ కూడా అడగకుండా తనను సస్పెండ్ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.. 'నా ఇద్దరి కొడుకుల మీద ఒట్టు వేసి చెప్తోన్న.. బీఆర్ఎస్‌తో నాది ఆస్తుల పంచాయితీ కాదు.. ఆత్మగౌరవ పంచాయితీ' అని కవిత స్పష్టం చేశారు. 'ప్రశ్నిస్తే.. బీఆర్ఎస్ పార్టీలోని కొందరు నాపై కక్ష కట్టారు. బీఆర్ఎస్ పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం లేదు. పదవుల కోసం బీఆర్ఎస్ పార్టీలోకి పోలేదు. పార్టీలో.. ప్రభుత్వంలో అవినీతిని ప్రశ్నించాను. సిద్దిపేట, సిరిసిల్లలో కట్టిన కలెక్టరేట్లు ఒక్క వర్షానికే మునిగిపోయాయి. ఉద్యమకారులకు ఆర్థికసాయం చేద్దామంటే నా మాట వినలేదు. ఇసుక దందాల కోసమే నేరెళ్ళ దురాగతం జరిగింది. తెలంగాణ వచ్చాక కూడా బోధన్ షుగర్ ఫ్యాక్టరీ తెరవకపోవటం అవమానకరం. సొంత సంస్థ జాగృతి ద్వారా తెలంగాణ ఉద్యమంలో పనిచేసి గుర్తింపు సంపాదించుకున్నాను. బీఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్‌లో విలీనం కావాల్సిన పరిస్థితి ఉంది. ఉద్యమకారులు మాటలు కేసీఆర్‌కు చేరనివ్వటం లేదు. నిజామాబాద్ ఎంపీ టికెట్ కోసం బీఆర్ఎస్‌ను అడుక్కోలేదు. ఉద్యమంలో పార్టీలకు అతీతంగా కష్టపడ్డాను. తెలంగాణ జాగృతి సంస్థతో రాజకీయాల్లోకి వచ్చాను. బతుకమ్మ పండుగను ముందుకు తీసుకెళ్ళాను.నీళ్ళ విషంలో గత పాలకులు చేస్తోన్న తప్పునే.. ప్రస్తుత పాలకులు చేస్తున్నారు.' అంటూ సంచలన కామెంట్స్ చేశారు కవిత. ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణ ఏర్పడిన తర్వాత 2014లో జాగృతి ఆధ్వర్యంలో బతుకమ్మ నిర్వహించామని.. ఆ తర్వాత నుంచి తనపై ఆంక్షలు మొదలయ్యాయని ఎమ్మెల్సీ కవితఅన్నారు. వ్యక్తి స్వేచ్ఛను ఎలా హరిస్తారనే బాధ, ఆవేదనతో ఈ మాటలు చెబుతున్నట్లు తెలిపారు. శాసన మండలిలో ఆమె మాట్లాడుతూ భావోద్వేగానికి గురై కంటతడి పెట్టుకున్నారు. పార్టీ, ప్రభుత్వంలో జరిగిన అవినీతిని ప్రశ్నించా. అమరువీరుల స్తూపం మొదలు కలెక్టరేట్ల వరకు అన్ని నిర్మాణాల్లోనూ అవినీతి జరిగింది. ఒక్క వర్షానికే సిద్దిపేటలో కలెక్టరేట్ కొట్టుకుపోయింది. తెలంగాణ ఉద్యమకారులకు పింఛను ఇవ్వాలని పార్టీలో కోరాను. అమరవీరులను బీఆర్ఎస్ ఎప్పుడూ గుర్తించలేదు. నీళ్లు, నిధులు, నియామకాలనూ పట్టించుకోలేదు. బోధన్ షుగర్ ఫ్యాక్టరీని తెరిపించాలని ఎన్నోసార్లు అడిగాను. ఆ పరిశ్రమ తెరిపించలేకపోవడం నాకు అవమానకరం. కేసీఆర్‌ను అడిగే ధైర్యం నాకే ఉందని ఎన్నో విషయాలు అడిగా. కాళేశ్వరం విషయంలో ఆయనపై వచ్చిన ఆరోపణలపై పార్టీలో ఉన్న ఒక్క పెద్ద నాయకుడు కూడా మాట్లాడలేదు. అందుకే ప్రెస్‌మీట్ పెట్టి బలంగా మాట్లాడాను. అవినీతిపరుల పేరు చెప్పాను'అని కవిత అన్నారు.

# కూర్చుని మాట్లాడుకోండి!

మొదటి పేజి తరువాయి

పేరుతో ఆంధ్రప్రదేశ్ 200 టీఎంసీలను అక్రమంగా మళ్లించేందుకు ప్రయత్నిస్తోందన్నారు. "ఏపీ ప్రభుత్వం గోదావరి ట్రైబ్యునల్ అవార్డుకు విరుద్ధంగా వ్యవహరిస్తోంది. గోదావరి బేసిన్‌లో తెలంగాణకు 968 టీఎంసీల వాటా ఉంది. పోలవరం-నల్లమలసాగర్ ప్రాజెక్టు ద్వారా 200 టీఎంసీలను మళ్లిస్తే తెలంగాణ వాటాకు గండి పడుతుంది. ఇది వరద జలాల పేరుతో తెలంగాణకు కేటాయించిన నీటిని తరలించుకుపోయే కుట్ర" అని సింఘ్వీ వాదనలు వినిపించారు.

## ప్రాజెక్టు పనులను నిలువరించాలి..

ప్రాజెక్టు పనులను తక్షణమే ఆపాలని, అనుమతుల్లేకుండా ముందుకు వెళ్లొద్దని కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) ఇప్పటికే ఆదేశించిన విషయాన్ని సింఘ్వీ గుర్తు చేశారు. కేంద్రం అనుమతించిన మేరకే పోలవరం ప్రాజెక్టు స్వరూపం ఉండాలని, విస్తరణ పనులు చేపట్టడం చట్ట విరుద్ధమని పేర్కొన్నారు. తెలంగాణ అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోకుండా నల్లమలసాగర్ ప్రాజెక్టు ప్రీ ఫీజిబిలిటీ రిపోర్టును కేంద్రం పరిశీలించడం సమంజసం కాదన్నారు. ఈ అంశంపై ఇదివరకే కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖకు, జల వనరుల సంఘానికి లేఖలు రాశామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం- 2014కు వ్యతిరేకంగా, తెలంగాణ ప్రయోజనాలకు నష్టం కలిగించేలా చేపడుతున్న ఈ ప్రాజెక్టును నిలువరించాలని వాదనలు వినిపించారు. ఇంతలో సీజేఐ జోక్యం చేసుకుంటూ.. ఇది జల వివాదానికి సంబంధించిన అంశమా? అని ప్రశ్నించారు. దీంతో.. ఇది జల వివాదం కాదని, కానీ.. గోదావరి నదీ జలాల పంపకాలు ఇప్పటికే జరిగిపోయాయని, కేటాయింపులు పూర్తయ్యాయని సింఘ్వీ బదులిచ్చారు. అయితే ఆంధ్రప్రదేశ్.. పోలవరం-నల్లమల సాగర్ పేరుతో విభజన చట్టం, జీడబ్ల్యూడీటీ, ఇతర నిబంధనలను ఉల్లంఘిస్తోందని ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు.

## హై పవర్ కమిటీ నివేదిక ఇచ్చేవరకూ స్టే ఇవ్వండి..

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మధ్య జల వివాదాల పరిష్కారానికి కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ ఈ నెల 2న హై పవర్ కమిటీని ఏర్పాటు చేసిందని అభిషేక్ సింఘ్వీ తెలిపారు. మూడు నెలల్లో కమిటీ నివేదిక ఇవ్వనుందని, అప్పటివరకూ పోలవరం- నల్లమల సాగర్(బనకచర్ల) లింక్ ప్రాజెక్టు పనులను ఆపేలా ఆదేశాలివ్వాలని విజ్ఞప్తి చేశారు. గోదావరి జల వివాదాల ట్రైబ్యునల్ (జీడబ్ల్యూడీటీ) అవార్డులో ఉమ్మడి ఏపీకి 1,468 టీఎంసీలు కేటాయించిందని, అందులో తెలంగాణకు 968 టీఎంసీలు దక్కాయని తెలిపారు. అయితే, ఏపీ వరద జలాల పేరుతో అక్రమంగా 200 టీఎంసీల అదనపు నీళ్లను తరలించాలని చూస్తోందన్నారు. దీనిపై సీజేఐ మరోసారి స్పందిస్తూ.. ఆంధ్రప్రదేశ్ చేపట్టబోయే ప్రాజెక్టులతో తెలంగాణకు జరిగే నష్టమేంటని ప్రశ్నించారు. తెలంగాణ కొత్తగా ఏర్పడిన రాష్ట్రమని, ప్రాజెక్టులు ఇంకా నిర్మాణ దశలోనే ఉన్నాయని సింఘ్వీ చెప్పారు. ఏపీ మిగులు/వరద జలాలను వినియోగించుకుంటామంటోందని, అయితే, దేశంలో ఇప్పటికీ ఎక్కడా సముద్రంలో కలిసే మిగులు/వరద జలాల లెక్కలు లేవని ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. ఏపీ చేపడుతున్న లింక్ ప్రాజెక్టుకు సీడబ్ల్యూసీ, కేంద్ర జలశక్తి శాఖ అనుమతుల్లేవని పునరుద్ఘాటించారు. అయినా ఏపీ ప్రభుత్వం పోలవరం-నల్లమల సాగర్ కోసం టెండర్ నోటిఫికేషన్ జారీ చేయడంపైనే తెలంగాణకు అభ్యంతరమని చెప్పారు.

## సముద్రంలో కలిసే నీళ్లనూ వాడుకోకూడదా?

పోలవరం-నల్లమల సాగర్ ప్రాజెక్టు విషయంలో ఎటువంటి నిబంధనలూ ఉల్లంఘించలేదని ఏపీ తరఫు న్యాయవాదులు ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. "మా ప్రాజెక్టు ప్లానింగ్ దశలోనే ఉంది. పీఎఫ్ఆర్, డీపీఆర్ తయారీ కోసమే సర్వేలు, టెండర్ల ప్రక్రియ చేపట్టాం. నిర్మాణాలు చేయడం లేదు. ఫీజిబిలిటీ రిపోర్టు తయారు చేస్తే తెలంగాణకు ఎందుకు అభ్యంతరం? భవిష్యత్తులో చేపట్టే ప్రాజెక్టు కోసం నివేదికను సిద్ధం చేసుకుంటే అడ్డుకోవడం సరికాదు. మా భూభాగంలో చేపట్టే ప్రాజెక్టుకు నివేదిక తయారు చేసుకుంటే మీకెందుకు అభ్యంతరం? సీమలో కరువు ప్రాంతానికి నీళ్లు తీసుకెళ్లేందుకు ఈ ప్రాజెక్టును ప్రతిపాదించాం. చివరికి అనుమతి ఇవ్వాల్సింది కేంద్రమే కదా?" అని రోహత్గీ వాదనలు వినిపించారు. దీంతో సీజేఐ జోక్యం చేసుకుంటూ.. పరివాహక ప్రాంత రాష్ట్రాల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోవాలి కదా? అని వ్యాఖ్యానించారు. అయితే, ఈ ప్రాజెక్టుతో ఏ ఒక్క పరివాహక రాష్ట్రానికి నష్టం వాటిల్లదని రోహత్గీ నివేదించారు. ఏపీ తరఫు మరో న్యాయవాది జైదీప్ గుప్తా జోక్యం చేసుకొని.. పోలవరం జాతీయ ప్రాజెక్టు అని, ప్రస్తుతం చేపడుతున్న పోలవరం- నల్లమల్ల సాగర్ రాష్ట్రానికి సంబంధించిన ప్రాజెక్టు అని తెలిపారు. "గోదావరి నుంచి సముద్రంలో వృధాగా కలుస్తున్న నీటిని రాయలసీమకు అందించాలన్నదే మా ఉద్దేశం. ఇప్పటికే విభజనలో హైదరాబాద్‌ను తీసుకోవడంతో ఏపీకి తీరని నష్టం జరిగింది. ఇప్పుడు సముద్రంలో కలిసే నీళ్లనూ వాడుకోకూడదా? ప్రాజెక్టులను అడ్డుకుని మరింత అన్యాయం చేస్తారా? తెలంగాణ మాత్రం ఎలాంటి అనుమతులు లేకుండా గోదావరిపై అనేక ప్రాజెక్టులు నిర్మించుకోవచ్చా?" అని రోహత్గీ, జైదీప్ వాదనలు వినిపించారు.

## సమగ్ర సివిల్ సూట్ దాఖలు చేయండి..

జల వివాదాలకు సంబంధించి కేంద్రం ఏర్పాటు చేసిన కమిటీ నివేదిక ఇచ్చేవరకు వేచి చూడాలని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ అభిప్రాయపడ్డారు. సమస్యల పరిష్కారానికి వేసిన కమిటీ ముందు సమస్యను చెప్పుకోవడానికి ఉన్న అభ్యంతరం ఏమిటని తెలంగాణను ఉద్దేశించి ప్రశ్నించారు. అయితే, కమిటీ ముందు అన్ని అభ్యంతరాలను చెబుతామని సింఘ్వీ బదులిచ్చారు. అందుకే, ఆ కమిటీ నివేదిక ఇచ్చేవరకూ స్టే ఇవ్వాలని అభ్యర్థించారు. ఈ వాదనలపై సీజేఐ స్పందిస్తూ... పోలవరం-నల్లమల సాగర్ లింకు ప్రాజెక్టుపై తెలంగాణ రిట్ పిటిషన్ విచారణార్హం కాదని అభిప్రాయపడ్డారు. అలాగే, తాము కేవలం ప్రాజెక్టు నివేదికల తయారీ కోసమే టెండర్లు పిలిచామన్న ఏపీ వాదనలపైనా సీజేఐ స్పందించారు. "ప్రస్తుతం ఈ ప్రాజెక్టు ప్లానింగ్ దశలోనే ఉండొచ్చు. కానీ, ఒకవేళ భవిష్యత్తులో ఈ ప్రాజెక్టు నిబంధనలకు విరుద్ధమని తేలి ఆగిపోతే.. ఇప్పుడు ఆ ప్లానింగ్, డాక్యుమెంటేషన్ కోసం చేసిన ఖర్చు సంగతి ఏమిటి? ప్రజాధనం వృధా అయినట్టే కదా?" అని ఆంధ్రప్రదేశ్‌ను ఉద్దేశించి ప్రశ్నించారు. మూడు ప్రధాన పరిష్కార మార్గాలను ఇరు రాష్ట్రాల ముందుంచారు. వీటిలో ఏదో ఒకటి ఎంచుకోవాలని తెలంగాణ ప్రభుత్వానికి సూచించారు. కాగా, సుప్రీంకోర్టు మంచి సూచనలు ఇచ్చిందని సింఘ్వీ అభిప్రాయపడ్డారు.

# ఉస్మానియా తరలింపుపై కౌంటర్ వేయరా?

### అధికారులపై హైకోర్టు ఆగ్రహం

హైదరాబాద్, ఉస్మానియా జనరల్ హాస్పిటల్ (ఓజీహెచ్)ను గోషామహల్ స్టేడియానికి తరలించడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై హెచ్ఎండీఏ, ఇతర ప్రతివాదులు స్పందన తెలియజేయ కపోవడంపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. చివరి అవకాశం ఇస్తున్నామని ఈసారి కౌంటర్ దాఖలు చేయకపోతే జరిమానా విధించాల్సి వస్తుందని పేర్కొంది. నగర ప్రణాళిక, మాస్టర్ ప్లాన్‌కు విరుద్ధంగా గోషామహల్ స్టేడియాన్ని ఆసుపత్రి నిర్మాణానికి కేటాయించడాన్ని సవాల్ చేస్తూ గోషామహల్‌కు చెందిన స్థానికుడు గుండోలు రాము హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. దీనిపై సోమవారం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్‌కుమార్‌సింగ్, జస్టిస్ మొహియుద్దీన్‌ల ధర్మాసనం విచారణ చేపట్టింది. పలుమార్లు అవకాశం ఇచ్చినప్పటికీ హెచ్ఎండీఏ, ఇతర ప్రభుత్వ సంస్థల న్యాయవా దులు మళ్లీ సమయం కోరడంపై ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. స్టేడియానికి సంబంధించిన 31ఎకరాల భూమిని ఓజీహెచ్ నిర్మాణానికి కేటాయిస్తూ జారీ అయి న జీవోను సవాలు చేసేందుకు పిటిషనర్‌కు అనుమతి ఇచ్చింది. దీనిపైనా వాదనలు వింటామని పేర్కొన్న ధర్మాసనం.. విచారణను 3 వారాలకు వాయిదా వేసింది.

## ప్రధాని మోడీతో యోగి భేటీ

➢ మొదటి పేజి తరువాయి

సంస్థాగత మార్పులు అనేవి ప్రస్తుతం పార్టీ ఎజెండాలో ఉన్నాయి. జనవరి 14-15లో మకర సంక్రాతి పర్వదినం పూర్తి కాగానే మంత్రివర్గ విస్తరణ జరిగే అవకాశాలున్నాయి. దీంతో పాటు కమిషన్లు, బోర్డులు, కౌన్సిల్స్‌కు కూడా రాజకీయ నియామకాల పక్రియ త్వరలో చేపడతారు. ఇటీవల కాలంలో బీజేపీలో పలు ఆసక్తికర మార్పులు చోటుచేసుకున్నాయి. బీజేపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నితిన్ నబిన్‌ను ఇటీవల ఎన్నుకోవడం అందరికీ ఆశ్చర్యం కలిగించింది. ఉత్తరప్రదేశ్‌లో బీజేపీ అధ్యక్షుడిగా పంకజ్ చౌదరిని ఎన్నుకున్నారు. ఆ పదవికి పంకజ్ చౌదరి ఒక్కరే నామినేషన్ వేశారు. దీనికితోడు పలువురు బీజేపీ బ్రాహ్మణ ఎమ్మెల్యేలు లక్నోలో కొద్దిరోజుల క్రితం పీఎన్ పాథక్ నివాసంలో సమావేశం కావడం ఆసక్తికరమైంది. కమ్యూనిటీ ఫీస్ట్ (సహభోజ్) కోసం 40 మంది ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఈ సమావేశంలో పాల్గొన్నారు. కాగా, గత డిసెంబర్ 30న యోగి ఆదిత్యనాథ్ లక్నో నివాసంలో బీజేపీ కోర్ కమిటీ సమావేశమైంది. మంత్రివర్గంలో ఎవరిని తీసుకోవాలనే దానిపై సమావేశంలో చర్చ జరిగింది. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పంకజ్ చౌదరి ఈ సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం ఆయన ఢిల్లీలోని పార్టీ అగ్రనాయకత్వంతో మాట్లాడారు. యూపీ ప్రభుత్వంలో ప్రస్తుతం ముఖ్యమంత్రితో కలిపి 54 మంది మంత్రులున్నారు. గరిష్టంగా 60 మందిని మంత్రివర్గంలో తీసుకోవచ్చు. 2027 అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇదే చివరి మంత్రివర్గ విస్తరణ కావచ్చుని చెబుతున్నారు.

# కవిత పార్టీ.. తెలంగాణ జాగృతి

### మీడియా సమావేశంలో ప్రకటన

హైదరాబాద్,

ఎమ్మెల్సీ కవిత కొత్త పార్టీ పెట్టబోతున్నారా? అంటే అవుననే సమాధానం చెప్పారు కవిత. సోమవారం నాడు శాసనమండలి నుంచి బయటకు వచ్చిన తరువాత గన్‌పార్క్ వద్ద మీడియాతో మాట్లాడారు కవిత. కొత్త పార్టీ పెట్టబోతున్నట్లు ప్రకటించారు. తన నేతృత్వంలో నడుస్తున్న జాగృతి సంస్థనే కొత్త పార్టీగా అవతరించనుందని కవిత ప్రకటించారు. రాజకీయంగా అందరూ మద్దతు ఇవ్వండని విజ్ఞప్తి చేశారు. త్వరలోనే పార్టీ విధివిధానాలను ప్రకటిస్తానన్నారు. ఇంటి పార్టీ నుంచి అవమాన భారంతో బయటకు వస్తున్నానని.. గొప్ప రాజకీయ శక్తిగా ఎదుగుతామన్నారు. సమస్యలపై పోరాడుతామన్నారు. రాజకీయాల్లో మార్పు తెచ్చే వేదికగా జాగృతి అవతరిస్తుందన్నారు కవిత. అంతకుముందు శాసనమండలిలో మాట్లాడిన కవిత కన్నీటిపర్యంతం అయ్యారు. ఇదే తన చివరి ప్రసంగం అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. తాను ఓ వ్యక్తిగా బయటకు వెళ్తున్నానని, బలమైన శక్తిగా తిరిగి చట్టసభలకు వస్తానంటూ కవిత చెప్పారు. తన రాజీనామాను ఆమోది ంచాలంటూ మండలి ఛైర్మన్ కు విజ్ఞప్తి చేశారు. అయితే, ఎమ్మెల్సీ కవిత తాజా వ్యాఖ్యలతో ఆమె కొత్త పార్టీపై కొన్ని నెలలుగా సాగుతున్న ప్రచారానికి తెరపడింది.

# దేవుడిని కూడా వదలకపోవడం దారుణం

మళ్లించాడని ఆరోపించింది. ఎలక్ట్రోప్లేటింగ్ అనంతరం ఉన్నికృష్ణన్ తనకు 474.90 గ్రాముల బంగారం ఇచ్చాడని గోవర్ధన్ అనే మరో నిందితుడు తెలియజేసి ఆమేరకు సిట్‌కు ఇప్పటికే బంగారం అప్పగించాడు.ఈ కేసు విచారణలో భాగంగా గతంలో బోర్డు మాజీ సభ్యుడు శంకర్‌దాస్‌పై కేరళ హైకోర్టు తీవ్రవ్యాఖ్యలు చేసింది. నేరపూరిత కుట్ర ఆరోపణల నుంచి తప్పించుకోలేరని మండిపడింది. హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వుల్లో తనకు వ్యతిరేకంగా ఉన్న తీవ్ర వ్యాఖ్యలను తొలగించాలని కోరుతూ తాజాగా అతడు సుప్రీంకోర్టు (÷ూబూస।ప। అనీబీసబి)ను ఆశ్రయించారు. అయితే న్యాయస్థానం ఆ పిటిషన్‌ను తోసిపుచ్చింది. ఇక ఈ కేసులో దర్యాప్తు పూర్తిచేయడానికి సిట్‌కు కేరళ హైకోర్టు మరో ఆరువారాల గడువు ఇచ్చింది. జనవరి 19న ప్రత్యేక దర్యాప్తు బృందం మధ్యంతర నివేదికను న్యాయస్థానానికి సమర్పించనుంది.

## త్వరలోనే హెల్త్ కార్డులు

➢ మొదటి పేజి తరువాయి

ఎంఆర్ఐ యంత్రాలను ఏర్పాటు చేయనున్నామని చెప్పారు. రూ.60 కోట్లతో సీటీ స్కాన్, రూ.32 కోట్లతో లైనాక్ యంత్రాలు పెట్టనున్నామని తెలిపారు. నిమ్స్‌లో రూ.18 కోట్లతో న్యూరో సర్జరీ విభాగం పెట్టామని, 15 కొత్త వెంటిలేటర్ బెడ్లు ఏర్పాటు చేయనున్నామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఆస్పత్రుల్లో 1,770 వెంటిలేటర్లు పనిచేస్తున్నాయని, ఫిబ్రవరి నాటికి 485 అదనపు వెంటిలేటర్లు పెట్టనున్నామని తెలిపారు. రాష్ట్రంలో 103 డయాలసిస్ కేంద్రాలు ఉన్నాయని, మరో 73 కేంద్రాలు త్వరలో ఏర్పాటు చేయనున్నామని చెప్పారు. కాగా, ఆధార్ కార్డులు లేవనే కారణంతో ఇతర రాష్ట్రాల రోగులను ప్రభుత్వ ఆస్పత్రుల్లో చేర్చుకోవడం లేదని, అవి లేకపోయినా వారిని చేర్చుకోవాలని చార్మినార్ ఎమ్మెల్యే మీర్ జుల్ఫీకర్ అలీ ప్రభుత్వాన్ని కోరారు.

# విశ్వబ్రాహ్మణ సహకార సంఘాలను నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వం...

- **విశ్వబ్రాహ్మణ కోఆపరేటివ్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు తోమిటి సదానంద చారి.**
- **రాష్ట్ర కోశాధికారి, కాసుల కిరణ్ కుమార్**


కరీంనగర్/జమ్మికుంట/జనవరి 05/అక్షరం న్యూస్:

తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కో ఆపరేటివ్ సోసైటిస్ కార్పొరేషన్ లిమిటెడ్ హైదరాబాదు సంస్థకు అనుబంధ సంఘాలైన ప్రాథమిక విశ్వబ్రాహ్మణ కో ఆపరేటివ్ సొసైటీల లిమిటెడ్ సంఘాలకు గత ప్రభుత్వం 2018 19 సంవత్సరంలో ఆన్ లైన్ దరఖాస్తులు స్వీకరించి ఒక్క రూపాయి బడ్జెట్ ఇవ్వలేదు 2023 సంవత్సరంలో జూన్ నెలలో గత ప్రభుత్వం ఐదో నెంబర్ జీవో తీసి చేతివృత్తులకు అనే లక్ష రూపాయల సబ్సిడీ ప్రకటించి గతంలో ఆన్లైన్ చేసుకున్న దరఖాస్తులను పట్టించుకోకుండా వ్యక్తిగత రుణాలు వారికి ఇష్టం వచ్చిన వారికి ఇచ్చారు.

అభయా హస్తం మేనిఫెస్టో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అసెంబ్లీ ఎన్నికలు 2023 సంవత్సరం పేజీ నెంబర్ 16 బిసి డిక్లరేషన్ ఈ చేతి వృత్తులకు సహాయం క్రమ సంఖ్య నెంబర్ 13 లో బీసీ కార్పొరేషన్లు ఫెడరేషన్ కింద నమోదైన ప్రతి సొసైటీకి ఎన్నికల నిర్వహణ, పది లక్షల రూపాయలు ఆర్థిక సాయం ప్రకటించిన నేపథ్యంలో మా యొక్క తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కో ఆపరేటివ్ సోసైటిస్ కార్పొరేషన్ లిమిటెడ్ హైదరాబాద్ అనుబంధ సొసైటీలకు బడ్జెట్ కేటాయించాలని గతంలో 2018 సంవత్సరంలో ఆన్ లైన్ దరఖాస్తులను లబ్ధిదారుల పెండింగు దరఖాస్తులకు నిధులు వెంటనే మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం




1964 కేంద్ర రాష్ట్ర ప్రభుత్వా సహకార చట్ట ప్రకారంగా 11 మంది నుండి 15 మంది వరకు సభ్యులు కలిసి రిజిస్ట్రేషన్ చేసుకుని అట్టి సంఘాలను తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కో ఆపరేటివ్ సోసైటిస్ కార్పొరేషన్ లిమిటెడ్ హైదరాబాద్ నందు అనుబంధ సంఘాలు గుర్తింపు పొందినవి ఇట్టి సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వం 10 లక్షలు సబ్సిడీ ఇస్తామని ఏనాటికి కూడా రాష్ట్ర ప్రభుత్వం కులవృత్తులైన 1 ఇనుము 2 కర్ర 3 ఇత్తడి 4 శిల్పి 5 బంగారం కుల చేతివృత్తులతో పాటుగా నిరుద్యోగులకు ఉపాధి కల్పించకుండా గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసినది ఈ ప్రభుత్వం కూడా నిర్లక్ష్యం చేస్తున్నది. కాంగ్రెస్ ప్రభుత్వము బిసి కామారెడ్డి డెకరేషన్ లో చెప్పిన విధంగా వెంటనే కో ఆపరేటివ్ సొసైటీలకు 10 లక్షల సబ్సిడీ రుణాలుఆర్థిక సహాయం బడ్జెట్ కేటాయించాలి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినాక తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో నడుస్తున్న 11 బిసి కులాల ఫెడరేషన్ల లను కార్పొరేషన్ సంబంధించిన 11 మంది 15 మంది వరకు సహకార సంఘాలను ఏర్పాటు చేసుకున్నటకు గతంలో ఆన్ లైన్ సిస్టం లను ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వము సి సి జి ఆన్ లైన్ నిలిపి వేసినది సి సి జి కి కట్టవలసిన బకాయిలను రాష్ట్ర ప్రభుత్వంవెంటనే చెల్లించి ఆన్ లైన్ లను పునరుద్దించాలని డిమాండ్ చేస్తున్నాం. 11 బీసీ కులాల ఫెడరేషన్ లను కార్పొరేషన్లను సంబంధించిన సహకార సంఘాలను, మహిళ సొసైటీలను డ్వాక్రా , శ్రీనిధి మహిళా సంఘాలకు బ్యాంకుల ద్వారా తక్కువ వడ్డీతో అప్పు గ్రామీణ పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ద్వారా స్వయం సహాయక మహిళా బృందాలకు మంజూరు చేస్తున్న ఆర్థిక సాయం రాష్ట్ర ప్రభుత్వము ఈ విశ్వబ్రాహ్మణ ప్రాథమిక మహిళ సహకార సంఘాల పాటుగా 11 బీసీ కులాల ఫెడరేషన్లు కార్పొరేషన్లు మహిళా సంఘాలకు బ్యాంకుల ద్వారా ప్రభుత్వం ఆర్థిక సాయంని అందించాలని డిమాండ్ చేస్తున్నాము. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము సహకార సొసైటీలకు 11 ఫెడరేషన్లు కార్పొరేషన్లు సహకార సంఘాలకు రిజిస్టర్ అయినటువంటి సొసైటీలకు రాష్ట్ర ప్రభుత్వము ఒకే సమయంలో ఎన్నికలు జరిపించాలని రాష్ట్ర ప్రభుత్వాన్నిడిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు తొవిటి సదానందచారి రాష్ట్ర కోశాధికారి కాసుల కిరణ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు, కటుకోజ్వల సదానందం, ఆకారపు రమేష్, కలికోట శారద, జిల్లా నాయకులు తేలుకుంట్ల వెంకటేష్, నాంపల్లి విశ్వరూప చారి, తదితరులు పాల్గొన్నారు.



# ఎంజాయ్‌మెంట్ సర్వే ఆధారంగా రైతులకు యూరియా పంపిణీ చేయాలి

- **జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన సర్పంచులు**



మహబూబాబాద్ /కేసముద్రం /జనవరి 5/అక్షరం న్యూస్ :- మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ను కేసముద్రం మండలంలోని నారాయణపురం గ్రామ సర్పంచ్ ధారావత్ యమున-సుమన్ నాయక్, క్యాంపు తండా సర్పంచ్ ధరావత్ కైక, నారాయణపురం మాజీ ఎంపీటీసీ ధరావత్ రవి నాయక్ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు వారు ఉమ్మడి నారాయణపురం గ్రామపంచాయతీ పరిధి క్యాంపు తండా, పిక్ల తండా, గ్రామపంచాయతీ పరిధిలలో సుమారు 500 మంది రైతులు 1000 ఎకరాల్లో పంట సాగు చేసుకుంటున్నారని, రైతులకు నూతన పట్టాదార్ పాస్ పుస్తకాలు లేక రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న యూరియా పంపిణీ అందడం లేదని, యాసంగి పంట మొక్కజొన్న వరి సాగు చేసుకుంటున్నారని మా గ్రామ రైతులకు ఎంజాయ్మెంట్ సర్వే ఆధారంగా యూరియా పంపిణీ చేయాలని , వానకాలం పంట సమయంలో ఎంజాయ్మెంట్ సర్వే ఆధారంగా యూరియా బస్తాలను రైతులకు పంపిణీ చేశారని, ప్రస్తుతం రైతులు యూరియా బస్తాల పట్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుందని నారాయణపురం సమీపంలోని క్యాంపు తండా తెలంగాణ ఆగ్రోస్ రైతుసేవ కేంద్రానికి 100 టన్నుల యూరియాను కేటాయించి మా గ్రామ రైతులకు యూరియా బస్తాలనుఅందజేయాలని, తక్షణమే మా గ్రామ భూ సమస్యను కూడా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ను కోరినట్లు తెలిపారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు జాటోత్ సరిత-వెంకన్న ఉన్నారు.

# వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )జనవరి 05:

వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని, పాటించని వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఎస్ఐ డి.నరేష్ అన్నారు. రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా మండల కేం ద్రంలోని సర్వీస్ రోడ్డుపై వాహనదారులకు పోలీసుల ఆధ్వర్యంలో సోమవారం ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ డి.నరేష్ మాట్లాడుతూ వాహనాలను అతి వేగంగా నడిపి ప్రాణాల మీదికి తెచ్చుకోవద్దని, మద్యం సేవించి వాహనాలను నడిపితే చట్టపరంగా శిక్ష తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ కట్టమల్లు. ఆటో యూనియన్ నాయకులు సత్యనారయణ, శ్రీనివాస్, మహేందర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్...



కరీంనగర్/జమ్మికుంట/జనవరి 05/అక్షరం న్యూస్ :

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో ఎన్నికలు నిర్వహించు సమయంలో వార్డుల వారిగా కేటాయించిన పోలింగ్ కేంద్రాలను సోమవారం రోజున మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ పరిశీలించారు. ఎన్నికలు నిర్వహించే పోలింగ్ కేంద్రాలను, స్ట్రాంగ్ రూం, ఎన్నికల కౌంటింగ్ చేసే ప్రాంతాలను ఆయన పరిశీలించారు. మున్సిపాలిటీ పరిధిలోని 30 వార్డులలో 60 పోలింగ్ కేంద్రాల్లో రాష్ట్ర ఎన్నికల సంఘం ఇచ్చిన ఆదేశాల మేరకు ప్రతి పోలింగ్ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఆయన వెంట టిపివో శ్రీధర్, టిపిఎస్ రాజ్ కుమార్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# ఓటర్ జాబితాలో డ్రాఫ్ట్ పబ్లికేషన్ పై పలు రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం...



కరీంనగర్/జమ్మికుంట/జనవరి 05/అక్షరం న్యూస్ :

తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటర్ జాబితాలో డ్రాఫ్ట్ పబ్లికేషన్ పై పలు రాజకీయ పార్టీల నాయకులతో మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ ప్రతి వార్డులో ఓటర్ జాబితాను ఇచ్చిన ఫిర్యాదుల మేరకు పునః పరిశీలిస్తున్నామని ఆయన అన్నారు. పార్టీల నాయకులు కమిషనర్ దృష్టికి తీసుకువచ్చిన ఓటర్ జాబితాలోని సమస్యలను ఆయన విశదీకరించి, చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, టిపివో శ్రీధర్, టిపిఎస్ రాజ్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ వాణి లతో పాటు పలు రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# కులాంతర వివాహ ప్రోత్సాహక ఫిక్స్డ్ బాండ్ అందజేత

- **రూ.2,50,000 విలువైనది అందించిన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**



రాజన్న సిరిసిల్ల, /ముస్తాబాద్/ జనవరి - 05(అక్షరం న్యూస్)

ప్రభుత్వం ద్వారా మంజూరైన కులాంతర వివాహ ప్రోత్సాహక ఫిక్స్డ్ బాండ్ ను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ అందజేశారు. ముస్తాబాద్ మండలం గూడెం గ్రామానికి చెందిన జక్కుల ప్రియాంక కులాంతర వివాహం చేసుకొని ప్రభుత్వ ప్రోత్సాహక కోసం ఎస్సీ సంక్షమ శాఖకు దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సీ సంక్షమ శాఖ నుంచి మంజూరు అయిన రూ. 2,50,000 విలువైన ఫిక్స్డ్ బాండ్ ను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం జక్కుల ప్రియాంకకు ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ అందజేశారు. జిల్లాలో ఇప్పటిదాకా 180 దరఖాస్తులు రాగా, 57 మందికి రూ.1 కోటి 42 లక్షల 60 వేలు పంపిణీ చేశామని, మరో 11 మందికి త్వరలోనే ప్రోత్సాహక ఫిక్స్డ్ బాండ్లను పంపిణీ చేస్తామని, మిగతా వారికి ఎస్సీ కమిషనర్ నుంచి మంజూరు అయిన తర్వాత ఇస్తామని జిల్లా ఎస్సీ సంక్షమ శాఖ అధికారి రవీందర్ రెడ్డి తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా ఎస్సీ సంక్షమ శాఖ అధికారి రవీందర్ రెడ్డి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కస్తూర్బా విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ బుక్స్ పంపిణీ



జఫర్ గడ్,జనవరి05,అక్షరం న్యూస్:

జఫర్గడ్ మండల కేంద్రంలోని సాగరం క్రాస్ రోడ్ లో గల కస్తూర్బాలో పదవ తరగతి విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఎస్ఎస్సి చదువుతున్న విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ బుక్స్ అందజేశారు. ఇట్టి కార్యక్రమానికి స్టేషన్ ఘన్పూర్ లయన్స్ క్లబ్ ఎం జె ఎఫ్ మధుసూదన్ ట్రెజరర్ కోతి అశోక్ జఫర్గడ్ లైన్స్ క్లబ్ అధ్యక్షులు మామిడాల పూర్ణచందర్ మాట్లాడుతూ విద్యార్థులు పదో తరగతి సమయాన్ని అనుకూలంగా ఇష్టంగా కష్టపడి శ్రద్ధతో చదువుకోవాలని చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు గ్రామానికి మంచి పేరు తేవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ అంచూరి యుగంధర్, లైన్స్ క్లబ్ ప్రతినిధులు మాడ శ్రీధర్ మదన్మోహన్ మెరుగు రాజు కందగట్ల శివప్రసాద్ బజ్జూరి సంతోష్ కుమార్ శ్రావణ్ కుమార్ పల్లె రాజిరెడ్డి ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు



మహబూబాబాద్ /కేసముద్రం /జనవరి 5/అక్షరం న్యూస్ :-

మున్సిపాలిటీ నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవనీ ఏఎస్ఐ ధర్మ నాయక్ అన్నారు. కేసముద్రం పోలీస్, మున్సిపాలిటీ అధికారులు కేసముద్రం మున్సిపాలిటీ కేంద్రంలోని తో పాటు తహదారులపై ఉన్న పండ్ల బండ్లు,కూరగాయల బండ్లను ప్రజలకు ఇబ్బందులు లేకుండా తీసివేయాలని తెలిపారు. అదేవిదంగా బ్యాంకులు, హెూటల్స్,దుకాణాల ముందు వాహనాలు నిలిపితే చర్యలు ఉంటాయని,ఈ నిబంధనలు నేటి నుండి అమలు జరుగనున్నాయని హెచ్చరించారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే వారికీ నోటీసులు జరిచేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో నాయకులు నాయకులు సుందర్ వెంకన్న, రామ్మడుగు ధర్మ చారి, కానిస్టేబుల్ వెంకన్న, మున్సిపాలిటీ సిబ్బంది సినియర్ అసిస్టెంట్ కిషోర్, కొమ్ము భాస్కర్, లక్ష్మణ్ ఉన్నారు.

# ప్రజావాణితో సమస్యల పరిష్కారం

- **ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**



రాజన్న సిరిసిల్ల, జనవరి - 05 (అక్షరం న్యూస్):

ప్రజావాణితో సమస్యల పరిష్కారం లభిస్తుందని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ప్రజావాణి నిర్వహించగా, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి, వాటిని పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. మొత్తం 129 దరఖాస్తులు రాగా, ఆయా శాఖల అధికారులకు పంపారు.రెవెన్యూ శాఖకు 54, జిల్లా పంచాయతీ అధికారి 18, గృహ నిర్మాణ శాఖకు 11, జిల్లా విద్యాధికారికి 9, ఉపాధి కల్పన అధికారికి 6, డీఆర్డీఓ 5, జిల్లా సంక్షేమ శాఖ 4, ఎండీ సెస్, మున్సిపల్ కమిషనర్ సిరిసిల్ల, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ కు మూడు చొప్పున, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి, నీటి పారుదల శాఖ 2, మత్స్య శాఖ, భూగర్భ జలాల శాఖ, పరిశ్రమల శాఖ, ఎస్పీ ఆఫీసు, జిల్లా వైద్యాధికారి, మైనార్టీ సంక్షేమ శాఖ, ఎక్సైజ్ శాఖ, జిల్లా రిజిస్ట్రార్, శ్రీ రాజరాజేశ్వరస్వామి ఆలయ ఈఓ వేములవాడకు ఒకటి చొప్పున వచ్చాయి.

### వైద్య భవనాలకు స్థలాలు గుర్తించాలి

జిల్లాలోని ఆయా మండలాల్లో నూతన వైద్య భవనాల నిర్మాణాలకు స్థలాలు గుర్తించాలని రెవెన్యూ శాఖ అధికారులను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. పశు వైద్యశాలల్లో అవసరమైన మరుగుదొడ్ల నిర్మాణాలు మొదలు పెట్టి నెల రోజుల్లో పూర్తి చేయాలని సూచించారు. అన్ని రెసిడెన్షియల్ విద్యాలయాల్లో గీజర్స్, ఇతర పరికరాలపై ఆరా తీశారు. ఇంచార్జి కలెక్టర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలుజిల్లాలోని ఎస్సీ వెల్ఫేర్ విద్యా సంస్థల విద్యార్థులు చేతి రాతతో తీర్చిదిద్దిన నూతన సంవత్సర గ్రీటింగ్ కార్డులను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ కు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే ఆయా శాఖల జిల్లా అధికారులకు అందజేశారు.ప్రజావాణిలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత తదితరులు పాల్గొన్నారు.

## అర్పణపల్లి చేరిన ఎస్సారెస్పీ జలాలు



- **అర్పణపల్లి చేరిన ఎస్సారెస్పీ నాల్ నీటిలో పసుపు, కుంకుమ చల్లుతున్న**
- **గ్రామ సర్పంచ్ చీర వెంకటమ్మ వీరస్వామి**



మహబూబాబాద్ /కేసముద్రం /జనవరి 5/అక్షరం న్యూస్ :-

కేసముద్రం ఎస్సారెస్పీ కాలువ చివరి భూములకు నీరందించాలన్న ఆశయంతో శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పరిధిలోని ఆయకట్టుకు నీటిని విడుదల చేశారు.యాసంగి పంటలకు గాను శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నుంచి నేరుగా కాకతీయ మెయిన్ గీసుకొండలోని కాలువ ద్వారా డీబీఎం-40 ఎస్సారెస్పీ కాలువ శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నీటితో పరవళ్లు తొక్కింది. గూడూరు మండలంలోని గుండెంగ, గాజులగట్టు, తీగలవేణి గ్రామల మీదుగా కేసముద్రం మండలంలోని అర్పణపల్లి చెరువులు, కుంటల్లోకి ఎస్సారెస్పీ_నాల్ ద్వారా శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నీరు వచ్చి చేరుతోంది. యాసంగిలో చివరి గ్రామాలకు నీరందించేందుకు ప్రభుత్వ ముఖ్యసల హాదారుడు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్, ఎంపీ పోరిక బలరాంనాయక్ల చొరవతో కేసముద్రం మండలంలోని పలు గ్రామాలకు ఎస్సారెస్పీ_నాల్ ద్వార నీరు వచ్చిందని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా మొదట సారి ప్రభుత్వం సలహాదారులు వేం నరేందర్ రెడ్డి స్వగ్రామంలో ఊర చెరువు లోకి ఎస్సారెస్పీ నీరు అందడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చీర వెంకటమ్మ విరస్వామి , ఉపసర్పంచ్ కంచ రాధికా శ్రీనివాస్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కామగోని సారయ్య, మాజీ సర్పంచ్ గంధసిరి వెంకన్న, గంధసిరి వెంకటద్రి చీర భద్రయ్య,వార్డ్ మెంబెర్ చీర బుచ్చివీరం, తగురు వెంకటనర్సు, సాయిబాబా, బీరయ్య తదితరులు పాలుగోన్నారు

## నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



మహబూబాబాద్ /కేసముద్రం /జనవరి 5/అక్షరం న్యూస్ :-

కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో అభ్యుదయ కూరగాయల మరియు పండ్ల ఉత్పత్తిదారుల సహకార సంఘం ఆధ్వర్యంలో సంఘం అధ్యక్షులు పోలేపల్లి చెన్నారెడ్డి అభ్యుదయ కూరగాయల మరియు పండ్ల ఉత్పత్తిదారుల సహకార సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు మంచిగా పంటలు పండించుకొని పాడిపంటలతో సుఖ సంతోషాలతో అధిక లాభాలు పొందాలని కోరారు అంతేకాకుండా తక్కువ సమయంలో ఎక్కువ దిగుబడి వచ్చే పంట ఉత్పత్తులను రైతులు అలవర్చుకోవాలని అప్పుల పాలు కాకుండా అధిక లాభార్జనతో లాభాలు పొంది కుటుంబాలను పోషించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు బొగ్గుల యాలాద్రి, ప్రధాన కార్యదర్శి చాగంటి శ్రీనివాస్, కోశాధికారి ఎలగల బోయిన అనిల్ కుమార్, సహాయకార్యదర్శి మల్యాల కుమారస్వామి కార్యవర్గ సభ్యులు మార్తినేని పాపారావు, రడం శ్రీనివాస్,పోలేపల్లి వెంకటరెడ్డి,ఎసల్ల అప్పయ్య,జైపాల్ రెడ్డి, పోలేపల్లి యాకూబ్ రెడ్డి, పాశం పుల్లారెడ్డి, పరిపాటి సంజీవరెడ్డి, కముటం కుమారస్వామి, బోడ్డు బిక్షం, సారంగం, సోమ సారయ్య, కముటం శ్రీధర్, రాయబారపు భూమయ్య, ఎలుక రామ్ రెడ్డి పాల్గొన్నారు.

## సర్పంచ్, ఉపసర్పంచ్ ని సన్మానించిన బంధనకల్ రైతు స్నేహ రెడ్డి సంఘ సభ్యులు



రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/జనవరొ05(అక్షరం న్యూస్)

ముస్తాబాద్ మండలంబంధనకల్ గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ చిగురు నరేష్ ఉప సర్పంచ్ ఎన్నుకోబడిన ఎనగందుల సుమన్ ను బంధనకల్ రెడ్డి సంఘం అధ్యక్షులు కస్తూరి కార్తీక్ రెడ్డి ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం చేపట్టారు. శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా సర్పంచ్ నరేష్ మాట్లాడుతూగ్రామాన్ని వార్డు సభ్యుల సహకారం, గ్రామస్తుల సలహాలు, సూచనలు తీసుకుంటూ గ్రామాన్ని ఆదర్శంగా తీర్చి దిద్దుతామని హామీ ఇచ్చారు. ప్రజలకు మౌలిక వసతుల కల్పనలో అధిక ప్రాధాన్యత ఇస్తామన్నారు. ఐదేళ్లలో గ్రామ రూపు రేఖలు మార్చేస్తామన్నారు. తమను సత్కరించినందుకు రెడ్డి సంఘం సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమం లో రెడ్డి సంఘ ఉపాధ్యక్షులు చల్ల బాల్ రెడ్డి సంఘ సభ్యులు చల్ల దేవి రెడ్డి మా రెడ్డి వెంకట్ రెడ్డి ఏసీ రెడ్డి సంతోష్ రెడ్డి నల్ల తిరుపతి చల్ల పద్మా రెడ్డి కస్తూరి మల్లారెడ్డి పాతూరి రామి రెడ్డి చల్ల శ్రీకర్ మారెడ్డి బాల్ రెడ్డి కరెడ్ల ఎల్లారెడ్డి దొంగల బాపి రెడ్డి పాతూరి శ్రీనివాస్ రెడ్డి మారెడ్డి రామిరెడ్డి చల్ల పద్మా రెడ్డి నల్ల గోపాల్ సంఘ సభ్యులు సన్మానించినారు

## హమాలీ కూలి కార్మికుల రేట్లను తక్షణమే పెంచాలి ఐఎఫ్టియు డిమాండ్

- **శివారపు శ్రీధర్(తెలంగాణ హమాలీ అండ్ మిల్ వర్కర్స్ యూనియన్ ఉ ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి..**




మహబూబాబాద్ /కేసముద్రం /జనవరి 5/అక్షరం న్యూస్ :-

కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో పనిచేస్తున్న హమాలీ కూలి కార్మికుల కూలి రేట్లు తక్షణమే పెంచాలని డిమాండ్ చేస్తూ, సోమవారం కేసముద్రం మార్కెట్ నుండి పూలే సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించగా, అనంతరం రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఓలం కృష్ణమూర్తి కి డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు.ఇప్పటికే 8 డిసెంబర్ 2025 న కేసముద్రం చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు ఓలం ప్రభు కిరణ్ కి డిమాండ్ నోటీసు అందజేసిన విషయం గుర్తు చేస్తూ,ఇది రెండవ వినతిపత్రమని తెలిపారు. పెంచవలసిన సమయం ముగిసినందున,హమాలీ కార్మికుల కూలి రేట్లపై తక్షణమే చర్చలు జరిపి నూతన వేతన ఒప్పందం (అగ్రిమెంట్) చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సమ్మెకు వెళ్లక తప్పదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా నాయకులు మిట్టగడుపుల వెంకన్న, హమాలీ యూనియన్ కేసముద్రం మున్సిపాలిటీ అధ్యక్షులు బండి రాజు, కోశాధికారి ఆంబోతు నరేష్, కూలి యూనియన్ నాయకులు తార, మంజుల, సాంబలక్ష్మ, శోభ, హేమి, నీల, ఎల్లమ్మ, బీహార్ కార్మికుల కమిటీ అధ్యక్షులు హరిలాల్, సభ్యులు సోహన్, చందన్ కుమార్, జోగేందర్, చంచల్, మనీష్, రామాజీ, జలంధర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రణాళిక ప్రకారం సాగునీటిని విడుదల చేయాలి

- **ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**
- **నీటి పారుదల, రెవెన్యూ శాఖ అధికారులతో సమీక్ష**



రాజన్న సిరిసిల్ల, జనవరి - 05(అక్షరం న్యూస్):

జిల్లాలోని ఆయా సాగు నీటి ప్రాజెక్టుల నుంచి రబీ సీజన్లో పంటల సాగు కోసం ప్రణాళిక ప్రకారం నీటిని విడుదల చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. సాగు నీటి ప్రాజెక్టుల, నీటి మట్టాలు తదితర అంశాలపై నీటి పారుదల శాఖ అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా ఎగువ మానేరు, మిడ్ మానేరు ప్రాజెక్టులు, మల్కపేట, అన్నపూర్ణ రిజర్వాయర్ లలో ప్రస్తుత నీటి మట్టం వివరాలపై ఆరా తీశారు. మల్కపేట రిజర్వాయర్, ఎగువ మానేరులో 1.8 టీ ఎంసీలు, అన్నపూర్ణ రిజర్వాయర్ లో 3.30 టీఎం సీలు, మిడ్ మానేరు ప్రాజెక్ట్ లో 26.65 టీఎంసీల నీరు నిలువ ఉందని ఇంచార్జి కలెక్టర్ దృష్టికి నీటి పారుదల శాఖ అధికారులు తీసుకువెళ్లారు.ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. జిల్లాలో రబీలో పంటల సాగుకు అనుగుణంగా ప్రాజెక్టులు, రిజర్వాయర్ల నుంచి నీటిని పక్కా ప్రణాళిక ప్రకారం విడుదల చేయాలని సూచించారు. ఈసమావేశంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, నీటి పారుదల శాఖ అధికారులు కిశోర్ కుమార్, జగన్, సంత్ ప్రకాశ్, కలెక్టరేట్ పర్యవేక్షకులు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ బహిరంగ సభను జయప్రదం చేయండి




మహబూబాబాద్ /కేసముద్రం /జనవరి 5/అక్షరం న్యూస్ :-

జనవరి 18న ఖమ్మంలో జరిగే సిపిఐ బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఐ మండల కన్వీనర్ చొప్పరి శేఖర్ అన్నారు.సోమవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో బహిరంగ సభ పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సిపిఐ మండల కన్వీనర్ చొప్పరి శేఖర్ మాట్లాడుతూ దేశంలో నాడు స్వాతంత్రోద్యమం నుండి నేటి వరకు ప్రజల కోసం ఉద్యమించిన ఏకైక పార్టీ సిపిఐ 100 సంవత్సరాలు ఉత్సవాలు జరుపుకోవడం గర్వకారణమని ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభకు వేలాదిగా ఈ ప్రాంతం నుంచి కదలి రావాలని పిలుపునిచ్చారు దేశంలో ఫాసిస్టు బీజేపీ పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేయాలన్నారు భారతదేశంలో విభజించి పాలించే బిజెపిని ఓడించాలన్నారు కమ్యూనిస్టులు ఎక్కడున్నారు అనే వారికి ఖమ్మం లో జరిగే భారీ బహిరంగ సభ ద్వారా ఈ పాలకులు కు బుద్ధి చెబుతామన్నారు 40 దేశాల నుండి ప్రతినిధులు హాజరవుతున్నారని దేశంలోని అన్ని రాష్ట్రాల నుండి సిపిఐ ప్రతినిధులు శ్రేయులు వేలాదిగా తరలివస్తున్న ఈ బహిరంగ సభను జయప్రదం చేయాలన్నారు ఎర్ర చొక్కాలు ఎర్ర చీరలు ధరించి ఖమ్మంలో కదం తొక్క పోతున్నామని హాలో కామ్రేడ్ ఛలో ఖమ్మం పేరుతో వేలాదిగా కదలి వచ్చి బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో సిపిఐ నాయకులు మంద భాస్కర్, పూజారి రవి, ఎస్కే ఇమామ్, దాసరి సాయిలు, బిక్షపతి, దాసరి యాకయ్య, యాకయ్య తదితరులు పాల్గొన్నారుల

## నూతన సర్పంచ్ పిట్టల రవికుమార్ మరియు పాలకవర్గానికి సన్మానం



ఓదెల/ పెద్దపల్లి జనవరి 05(అక్షరం న్యూస్)

ఇటీవల స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓదెల మండలంలోని పిట్టల ఎల్లయ్య పల్లి గ్రామం రికార్డును సృష్టించింది సర్పంచ్ పిట్టల రవి కుమార్ ముదిరాజ్ తో పాటు ఎనిమిది మంది వార్డ్ మెంబర్లను ఎలాంటి పోటీ లేకుండా ఏకగ్రీవం చేసిన చరిత్ర పిట్టల ఎల్లయ్య పల్లి గ్రామం ఎలాంటి ఎన్నిక లేకుండా అందర్నీ ఏకగ్రీవంగా ఎన్నిక చేసి చరిత్రలో నిలిచిన సర్పంచ్ మరియు పాలకవర్గాన్ని సోమవారం పాఠశాల ఉపాధ్యాయులు తౌటం సంతోష్ ఆధ్వర్యంలో ఘనంగా శాలువలతో సన్మానం చేశారు ఈ సందర్భంగా సర్పంచ్ పిట్టల రవికుమార్ ముదిరాజ్ మాట్లాడుతూ పిట్టల ఎల్లయ్య పల్లె గ్రామాన్ని ఒక ఆదర్శవంతమైన గ్రామంగా జిల్లాలోనే ఒక నెంబర్ వన్ గ్రామంగా తీర్చిదిద్దేందుకు మేమంతా కలిసి కృషి చేస్తామని అదేవిధంగా పాఠశాల యొక్క అభివృద్ధికి పిల్లలకు కావలసిన మౌనిక వసతులను సమకూర్చేందుకు తప్పకుండా మా వంతు కృషి చేస్తామని ముందుగా పిట్టల ఎల్లయ్య పల్లె గ్రామ ప్రజలకు నాయకులకు మరియు ఉపాధ్యాయులకు విద్యార్థిని విద్యార్థులకు నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలుపుతూ మాపై ఇంతటి నమ్మకం పెట్టిన ప్రజలకు ఎంత సేవ చేసినా తక్కువేనని ప్రజలు మాపై చూపించిన ప్రేమను ఏ రోజుకు మర్చిపోమని అన్నారు అందరి కృషితో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిద్దామని అన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ పిట్టల రవికుమార్ ముదిరాజ్ ఉప సర్పంచ్ పెండెం శ్రీకాంత్ ముదిరాజ్ వార్డు సభ్యులు రాయిళ్ల సుస్మిత ముదిరాజ్ తోపాటు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తౌటం సంతోష్. ఉపాధ్యాయురాలు సుమలత గ్రామ కార్యదర్శి అహల్య అంగనవాడి టీచర్ పిట్టల మౌనిక ముదిరాజ్ తో పాటు విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కొండెక్కిన చికేన్ గుడ్ల ధరలు
# సామాన్యులపై అదనపు భారం

రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జనవరి -05(అక్షరం న్యూస్ )
కూరగాయలు, నిత్యావసరాల ధరలు సామాన్యులకు అందనంత దూరంలో ఉండగా, గుడ్ల ధరలు కొండెక్కుతున్నాయి కిలో చికేన్ రూ.320 చొప్పున విక్రయిస్తున్నారు. అమాంతంగా పెరిగిన ధరలు నాన్?వెజ్? ప్రియులను తీవ్ర ఆశ్చర్యానికి గురిచేస్తున్నాయి




### పెరగడానికికారణాలు ఇవే..



:అయితే చికేన్ ధరలు పెరిగడానికి పలు కారణాలున్నాయని కోళ్ల వ్యాపారులు చెబుతున్నారు. గత కొద్ది రోజులుగా పెరుగుతున్న చలి తీవ్రత కారణంగా పలు రకాల వ్యాధులతో కోళ్లు చనిపోతున్నట్లుగా నిర్వాహకులు చెబుతున్నారు. దీనివల్ల ఉత్పత్తి తగ్గిపోయి మార్కెట్లో కోళ్లకు ఒక్కసారిగా డిమాండ్ పెరిగిందని వివరించారు. కొద్దిరోజులుగా తగ్గిన ఉష్ణోగ్రతల నేపథ్యంలో వాతావరణం మరింత చల్లబడింది. డిమాండ్?కు సరిపడా ఉత్పత్తి లేకపోవడం కారణంగా కొరత ఏర్పడి ధర పెరిగిందని చెబుతున్నారు. పైగా కోళ్లకు మేతగా వేసే దాణా ధరలు కూడా పెరిగినట్లుగా నిర్వాహకులు చెబుతున్నారు. దీనివల్ల తమకు గిట్టుబాటు కావడం లేదని నిర్వాహకులు వాపోతున్నారు. రానున్న రోజుల్లో కిలో చికేన్ రూ.340 దాటొచ్చని, సంక్రాంతి, క్రిస్మస్ పండుగలు వస్తుండటంతో చైన్?కు మరింత డిమాండ్ ఏర్పడి ధరలు పెరిగే అవకాశాలున్నాయని చెబుతున్నారు.

### ఒక్కో గుడ్డు రూ.8

మరోవైపు గుడ్ల ధరలు కూడా అమాంతం పెరుగుతూ సామాన్యులకు షాక్ ఇస్తున్నాయి. రెండు మాసాల క్రితం గుడ్డు ధర రూ.6 పలకగా ఆ తర్వాత క్రమంగా పెరుగుతూ వస్తోంది. మొన్నటివరకు రూ.6.50 పలికిన గుడ్డు ధర ఇప్పుడు మార్కెట్లో అమాంతం పెరిగి రూ.7.50 నుంచి రూ.8 వరకు విక్రయిస్తున్నారు. చలితీవ్రత దృష్ట్యా కోళ్లు చనిపోతుండటంతో తగిన గుడ్ల ఉత్పత్తి కావడం లేదు. డిమాండ్?కు తగిన సరఫరా లేకపోవడంతో గుడ్ల ధరలు పెరిగినట్లుగా తెలుస్తోంది.

## అనారోగ్యానికి గురైన జర్నలిస్టుకు చేయూత

- రూ.36వేలు ఆర్థిక సహాయం అందజేత..



పెద్దపల్లి టౌన్ జనవరి05 అక్షరం న్యూస్
ఇటీవల తీవ్ర అనారోగ్యానికి గురై ప్రాణాపాయస్థితిలో ప్రతిమ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సీనియర్ జర్నలిస్ట్ కలవేన రాజేందరుకు తోటి జర్నలిస్టులు అండగా నిలిచారు. వైద్య ఖర్చుల నిమిత్తం ప్రెస్ క్లబ్ పెద్దపల్లి తరపున రూ.36వేలు పోగుచేసి రాజేందర్ సతీమణికి అందించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గుడ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ, రాష్ట్రంలో జర్నలిజాన్ని నమ్ముకొని పనిచేస్తున్న జర్నలిస్టుల ఆర్థిక పరిస్థితి దారుణంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. తోటివారి సహాయం లేకుండా వైద్యం చేయించుకొలేని దురావస్థలో దిక్కుతోచలేని స్థితిలో శ్రీనివాస్ ఉన్నారన్నారు. అత్యవసర సమయంలో వైద్యం చేయించుకోవాలంటే దిక్కులు చూడాల్సి వస్తుందని నిస్సహాయతను వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు మారిన జర్నలిస్టులకు ఆరోగ్య భద్రత కరువయ్యిందని మండిపడ్డారు. జర్నలిస్టుల రక్షణ, వైద్యం, ఆర్థికపరంగా ఆదుకునేలా చట్టాలను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. రాజేందర్ వైద్యం కోసం సహాయ సహకారాలు అందించిన ప్రెస్ క్లబ్ జర్నలిస్టులకు, శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు బెజ్జంకి నరేష్, సీనియర్ జర్నలిస్టులు లైశెట్టి రాజు, ఆరెల్లి మల్లేష్, కేతిరెడ్డి ప్రవీన్ రెడ్డి, సాబీర్ పాషా ఉన్నారు

## అందరి సహకారంతో గ్రామాభివృద్ధికి కృషి

- నూతన సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు



రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జనవరి 05 అక్షరం న్యూస్:
అందరి సహకారంతో గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని రత్నాపూర్ నూతన సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు అన్నారు. రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం సర్పంచ్ ఆధ్వర్యంలో మొదటి జనరల్ బాడీ సమావేశం జరిగింది. ముఖ్యంగా పారిశుద్ధ్యము త్రాగునీరు ఇతర సమస్య లేకుండా చూస్తామని తీర్మానించారు. గ్రామంలో మెరుగైన లైటింగ్ ఏర్పాటు చేయాలని, మురికి కాలువలో డిసిల్టింగు తీయాలని తీర్మానించారు. ఈ సందర్భంగా హౌసింగ్ ఏఈ రేఖ సర్పంచ్ ఉప సర్పంచ్ ను సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భాద్రపు.ప్రవలిక ప్రశాంత్, సెక్రటరీ గంగుల సంతోష్, వార్డ్ సభ్యులు పబ్బా స్రవంతి వెంకటేష్_క్కర్ల ఉష అశోక్, జక్కుల పద్మ చందన్, కలవేన రవి, ఖండే లక్ష్మ గట్టయ్య, ఖండే.సాహితీ పోశం, బత్తిని ప్రశాంత్, అల్లి రమేష్, పున్నశీ మణి తేజ, జుట్టు యశోద సత్యనారాయణ, బత్తుల రాజమణి రమేష్ ,కారోబార్ కొండపర్తి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఇన్ సర్వీస్ టీచర్స్ కు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలి

- డిటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ముస్తాబాద్ మండల శాఖ డిమాండ్



రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/జనవరి-05(అక్షరం న్యూస్)
ఇన సర్వీసు టీచర్లకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని డి టీఎఫ్ నాయకులు డిమాండ్ చేశారుసోమవారం మండల వనరులకేంద్రం ముస్తాబాద్ నందు మండల విద్యాధికారి నిమ్మ రాజిరెడ్డి సమక్షంలో డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ (డీటీఫ్) నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్ల ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా డీటీఫ్ రాష్ట్ర కౌన్సిలర్ గడ్డం లక్ష్మరెడ్డి మాట్లాడుతూ సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు సంబంధించి టెట్ పరీక్ష క్వాలిఫై అవ్వాలని తీసుకొచ్చిన నిబంధనలను సవరించాలని టెట్ పరీక్షలు రద్దు చేయాలని, పి ఆర్ సి గడువు ముగిసి 30 నెలలు గడిచిన సందర్భంగా పే రివిజన్ కమిషన్ రిపోర్ట్ తెప్పించుకొని 40 శాతం ఫిట్మెంట్తో అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మండల అధ్యక్షుడు బాదవేణి అంజాగౌడ్ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న 5 డిఏలను విడుదల చేయాలని, ఏడాదిన్నర కాలంగా పెండింగ్లో ఉంటున్న వివిధ రకాల బిల్లులు తక్షణమే చెల్లింపులు జరపాలని డిమాండ్ చేశారు.ప్రధాన కార్యదర్శి బి.ప్రభాకర్ మాట్లాడుతూ రిటైర్డ్ అయిన ఉపాధ్యాయుల బెనిఫిట్స్ ను అందరికీ ఏకకాలంలో చెల్లింపులు జరపాలని, సిపిఎస్ రద్దుచేసి పాత పెన్షన్ కొనసాగించాలని కోరారు.జిల్లా కౌన్సిలర్ .లక్ష్మణ్ మాట్లాడుతూ కామన్ సర్వీస్ రూల్స్ సమస్యను పరిష్కరించి పర్యవేక్షణ అధికారుల పోస్టులను భర్తీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డీటీఫ్ రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు గడ్డం లక్ష్మరెడ్డి,బాదవేణి అంజాగౌడ్ ,ఎం లక్ష్మణ్,బి ప్రభాకర్,బి యాదగిరి,డి, రవీందర్ వీరాస్వామి,వై రాజీరెడ్డి, గోవర్ధన్ , ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్, కిషన్, శ్రీమతి, జ్యోతిరాణి,జ్యోష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయితీ పాలకవర్గాన్ని సన్మానించిన ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు



రామగిరి (పెద్దపల్లి జిల్లా) జనవరి 05 అక్షరం న్యూస్:
రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ పంచాయితీ నూతన పాలకవర్గాన్ని సోమవారం స్థానిక ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. పాఠశాల హెచ్ఏం.బుర్రి శ్యామ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మొదట సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావు, ఉప సర్పంచ్ భాద్రపు ప్రవలిక ప్రశాంత్ లను శాలువాలతో సన్మానించారు. పాఠశాల అభివృద్ధికి తన వంతుగా సహకరిస్తానని సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావు హామీ ఇచ్చారు. సెక్రటరీ గంగుల సంతోష్, వార్డ్ సభ్యులు పబ్బా స్రవంతి వెంకటేష్_క్కర్ల ఉష అశోక్, జక్కుల పద్మ చందన్, కలవేన రవి, ఖండే లక్ష్మ గట్టయ్య, ఖండే.సాహితీ పోశం, బత్తిని ప్రశాంత్, అల్లి రమేష్, పున్నశీ మణి తేజ, జుట్టు యశోద సత్యనారాయణ, బత్తుల రాజమణి రమేష్ లను ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. అదే విధంగా మధ్యాహ్నం వంట భోజన నిర్వాహుకులు, ప్రైవేట్ ఉద్యోగులు సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావు ను సన్మానించారు.



## రక్షత మంచి నీటి సమస్యకు పరిష్కారం.. ఎన్నికల హామీని నెరవేర్చిన సర్పంచ్ మాచెట్టి లక్ష్మణ్ గుప్తా



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జనవరి -05(అక్షరం న్యూస్ )
ఎన్నికల్లో హామీలిచ్చి మరిచిపోవడం చూస్తాం. కానీ ఈ సర్పంచ్ గ్రామంలో నెలకొన్న తాగునీటి సస్యను తాను గెలిచిన వెంటనే పరిష్కరిస్తానని ప్రజలకు ఇచ్చిన హామీని నెల రోజుల్లో పరిష్కరించి ప్రజల చేత మన్ననలు పొందారువివరాల్లోకి వెళ్తే.. ముస్తాబాద్ మండలం చిప్పల పల్లి గ్రామంలో ప్రజల దాహార్తిని తీర్చడానికి వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశారు. కానీ అనివార్య కారణాల వల్ల వాటర్ ప్లాంట్ చెడిపోయింది. నాటి నుంచి దాదాపుగా రెండు సంవత్సరాలుగా వాటర్ ప్లాంట్ పనిచేయక ప్రజలకు మంచినీళ్లు అందకుండా పోయాయి.ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో మాచెట్టి లక్ష్మణ్ గుప్తా తాను గెలిస్తే నెల రోజుల్లో మంచి నీటి సమస్య పరిష్కరిస్తానని గ్రామ ప్రజలకు హామీ ఇచ్చాడు. ఇచ్చిన హామీ మేరకు మళ్లీ సురక్షతమైన మంచినీటిని గ్రామ ప్రజలకు అందించి ప్రజల చేత శభాష్ అని అనిపించుకున్నాడు. ఈ సందర్భంగా సర్పంచ్ లక్ష్మణ్ గుప్తా మాట్లాడుతూ ప్రజల మద్దతుతో గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడానికి తన శాయశక్తుల కృషి చేస్తానని తెలిపారు

## కాలమాని ఆవిష్కరణ




పెద్దపల్లి ప్రతినిధి జనవరి 5 అక్షరం న్యూస్
శివ సాయి గ్రూప్ మల్టీ లెవెల్ మార్కెటింగ్ ఆధ్వర్యంలో నిర్మించబడిన నూతన సంవత్సర క్యాలెండర్ను సోమవారం సంస్థ డైరెక్టర్ కమల శివ సాయి ఆవిష్కరించారు సంస్థ పురోభివృద్ధిలో వాటాదారులందరూ భాగస్వామ్యం కావాలని ఆమె కోరారు ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాడూరు శ్రీమన్నారాయణ తో పాటు సంస్థ ప్రతినిధులు దూడమ్ లక్ష్మనారాయణ ఇరుగురాల హారతి దుర్గం లక్ష్మ దూడం కళ్యాణి గెల్లు శ్రీలత పెరుక రోజా రాణి మంగ శ్రీనిధి శ్రీను పాల్గొన్నారు

## కమాండెంట్ రామకృష్ణ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపినకాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ చాంద్ పాషా



శేరిలింగంపల్లి జనవరి 5 కొండాపూర్ డివిజన్ పోలీస్ బెటాలియన్ కమాండెంట్ రామకృష్ణ, అసిస్టెంట్ కమాండెంట్ రెహమాన్, సత్యనారాయణ, ఇతర సిబ్బంది, ఆఫీసర్లకు నూతన సంవత్సర శుభాకాంక్షలు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ చాంద్ పాషా. ఈ కార్యక్రమంలో పలువురు ఆఫీసర్లు నాయకులు పాల్గొన్నారు.



# కార్యకర్తలే పార్టీకి బలం

- ప్రతి కార్యకర్త నిలదీసే తత్వం పెంచుకోవాలి
- మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పిలుపు

సెంటినరీ కాలనీలో బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం

రామగిరి, (పెద్దపల్లి జిల్లా) జనవరి 5 అక్షరం న్యూస్ :

ప్రతి బీఆర్ఎస్ కార్యకర్త ప్రజా సమస్యలపై నిలదీసే తత్వాన్ని అలవర్చుకొని ధైర్యంగా ముందుకు సాగాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పిలుపునిచ్చారు. సెంటినరీ కాలనీలోని సాయి రామ్ గార్డెన్‌లో మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రామగిరి మండలంలో బీఆర్ఎస్ పార్టీ పటిష్టంగా ఉందని, కార్యకర్తలే పార్టీకి బలమని ఆయన పేర్కొన్నారు. అధికార పార్టీ ప్రజా సమస్యలను విస్మరిస్తోందని ఆరోపించారు. గ్రామాలు, పట్టణాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై అధికారులను, ప్రజాప్రతినిధులను ప్రశ్నించే తత్వం ప్రతి కార్యకర్తలో ఉండాలన్నారు. ఎన్నికల్లో గెలుపు, ఓటములు సహజమని, ఓటమితో నిరుత్సాహ పడాల్సిన అవసరం లేదని సూచించారు. పార్టీ కార్యకర్తలకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని, పార్టీ బలోపేతం కోసం అందరూ సమిష్టిగా కృషి చేయాలని కోరారు. రానున్న రోజుల్లో అధికార పార్టీ రూ.5 వేల వరకు ఇచ్చి ఓట్ల కొనుగోలు ప్రయత్నాలు చేస్తుందని ఆరోపించారు. ఇటువంటి ప్రలోభాలకు కార్యకర్తలు, ప్రజలు లొంగకూడదని హితవు పలికారు.





బీఆర్ఎస్ పాలనలో అమలైన సంక్షమ పథకాలను ప్రజలకు వివరించాలని, పార్టీ సిద్ధాంతాలను ఇంటింటికీ తీసుకెళ్లాలని సూచించారు. పార్టీ శ్రేణులు ఐక్యంగా ఉంటే వచ్చే ఎన్నికల్లో తిరిగి బీఆర్ఎస్ విజయాన్ని సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మండల, గ్రామస్థాయి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇటీవల సర్పంచ్, వార్డ్ సభ్యులుగా గెలుపొందిన అభ్యర్థులను సన్మానించారు. ఈ సమావేశం లో నాయకులు నాగెల్లి సాంబయ్య, శంకేసి రవీందర్, పూధారి సత్యనారాయణ, కుమార్ యాదవ్,దేవ శ్రీనివాస్, జవహర్ సర్పంచులు పల్లె పద్మ, మంతెన చంటి, సుంకరి మహేందర్, కొండ వేన దివ్య, పుట్ట రాజన్న, తదితరులు పాల్గొన్నారు.

# రెండు స్కూల్ బస్సులు సీజ్..

- స్కూల్ బస్సులనుతనిఖీ చేస్తున్న.. వరప్రసాద్...
- నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు...
- వైరా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ /జనవరి 5 /వైరా (అక్షరం న్యూస్)

విద్యా సంస్థల నిర్వాహకులు పాఠశాలలో కళాశాలలో ఏర్పాటు చేసుకున్న బస్సులకు తప్పనిసరిగా ఫిట్నెస్ కలిగి ఉండాలి. వైరా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్ పేర్కొన్నారు. 37వ జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాలలో భాగంగా 5 రోజు వైరాలో స్కూల్ బస్సులను తనిఖీ నిర్వహించారు. భాగంగా ఫిట్నెస్ లేకుండా పరిమితికి మించి పిల్లలను తీస్తుళ్తున్న వాహనాలపై తనిఖీలు చేసి సరైన పత్రాలు లేని రెండు ప్రైవేట్ స్కూలు బస్సులను సీజ్ చేశారు. ఈ సందర్భంగా వైరా మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఏ. వరప్రసాద్ మాట్లాడుతూ.. పాఠశాల యాజమాన్యాలు ప్రతి బస్సు ఫిట్నెస్ సర్టిఫికెట్ తీసుకున్న తర్వాతనే విద్యార్థులను ఎక్కించుకోవాలని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్ తెలియజేశారు. విద్యాసంస్థల నిర్వాహకులు పాఠశాల బస్సులను తప్పనిసరిగా ఫిట్నెస్ చేపించుకోవాలి. దాంతోపాటు బస్సులో ఫస్ట్ ఎయిడ్ కిట్టు ఫైర్ కిట్టు తప్పనిసరిగా ఉండాలి. అలా లేకపోతే ఫిట్నెస్ సర్టిఫికెట్ ఇవ్వకపోవడం జరగదు. ప్రతి బస్సుకు అనుభవజ్ఞులైన లైసెన్స్ కలిగిన డ్రైవర్లను ఏర్పాటు చేసుకోవాలి. ప్రతి బస్సుకు డ్రైవర్తోపాటు మరో వ్యక్తి ఫుట్ బోర్డ్ వద్ద ఉండాలి. విద్యా సంస్థల బస్సులు నడిపే డ్రైవర్లు మద్యం మత్తులో బస్సులు తోల వద్దని సూచించారు. అదే విధంగా విద్యాసంస్థల వాహనాల్లో లౌడ్ స్పీకర్స్ లాంటివి ఏర్పాటు చేయవద్దని వరప్రసాద్ తెలిపారు. ప్రతి పాఠశాల. కళాశాల బస్సులు ఫిట్నెస్ తోపాటు అన్ని ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలని, ఇన్సూరెన్స్ తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. నిబంధనలు పాటించకుండా బస్సుల్లో పరిమితికి మించి పిల్లలను ఎక్కించిన అలాంటి పాఠశాలలపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని వరప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎల్. రాజశేఖర్, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ స్పాట్కస్, కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, హొంగార్డు ఆలీ వైరా రవాణా శాఖ సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.







## ఆంధ్ర మేవ జయతే మెడల్‌తో బియ్యని తిరుపతికి ఘన సత్కారం



రామగిరి,( పెద్దపల్లి జిల్లా) జనవరి 05 అక్షరం న్యూస్:

రామగిరి మండల కేంద్రానికి చెందిన ప్రముఖ అభ్యుదయ కవి బియ్యని తిరుపతికి "ఆంధ్ర మేవ జయతే" మెడల్‌తో విశేష గౌరవం లభించింది. గుంటూరులో ఆంధ్ర సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో "ఆంధ్ర మేవ జయతే" సంస్థ నిర్వహించిన మూడో ప్రపంచ తెలుగు మహాసభలుఉ2026 ఆదివారం ఘనంగా జరిగాయి. గుంటూరు ఏటుకూరి హైవేపై ఉన్న శ్రీ సత్యసాయి స్పిరిచువల్ ప్రాంగణంలో, దివ్యశ్రీ నందమూరి తారక రామారావు ప్రధాన వేదికగా ఈ మహాసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కవి సమ్మేళనంలో పాల్గొన్న బియ్యని తిరుపతి తన కవిత్వంతో శ్రోతలను మంత్రముగ్ధులను చేశారు. తెలుగు భాష, సాహిత్య రంగాల్లో ఆయన చేసిన విశిష్ట సేవలను గుర్తించిన నిర్వాహకులు శాలువా కప్పి, "ఆంధ్ర మేవ జయతే" మెడల్‌ను మెడలో వేసి ఘనంగా సన్మానించారు. ఈ మహాసభలకు ఆంధ్రప్రదేశ్‌తో పాటు వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన ప్రముఖ కవులు, కవయిత్రులు పాల్గొని తెలుగు భాషా సాహిత్యంపై తమ అభిప్రాయాలు వెల్లడించారు. ఈ సందర్భంగా బియ్యని తిరుపతిని పలువురు ప్రముఖులు అభినందించారు.

## ముదిరాజ్ ల ఆత్మీయ సన్మాన కార్యక్రమం



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జనవరి -05(అక్షరం న్యూస్ )

ముస్తాబాద్ ముదిరాజ్ మండల సంఘం అధ్యక్షులు పిట్ల విఠల్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ఎన్నికల్లో నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులను ముస్తాబాద్ మండల ముదిరాజ్ సంక్షమ సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మాన కార్యక్రమం చేపట్టారు. శాలువల తో సత్కారించి సన్మానించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ నాయకులు మాట్లాడుతూ ముందు రానున్న ఎంపిటిసి జడ్పిటిసి స్థానాల్లో కూడా ముదిరాజులను అత్యధిక స్థానాల్లో గెలిపించుకోవాలని పిలపునిచ్చారు. ఈ కార్యక్రమం లో జింక పవన్,జేల్ల శ్రీకాంత్,బోయిని గంగాధర్,కంచము నర్సిములు, జింక మల్లేశం, గాడి చర్ల రామ చెంద్రం, విద్యాధర్, గిస బిక్ష పతి, జాల బిక్షపతి, సోమరిపేట నర్సింలు, నిమ్మల రాములు. ఆయా గ్రామాల ముదిరాజ్ సంఘ అధ్యక్షులు సభ్యులు పాల్గొన్నారు

## మాజీ జి ఎం కి మెడికల్ కార్డు అందజేత



రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జనవరి 5 అక్షరం న్యూస్:

రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ గా విధులు నిర్వహించి, డిసెంబర్-31న ఉద్యోగ విరమణ పొందిన నరేంద్ర సుధాకరరావు కు సోమవారం జీఎం కార్యాలయం నందు రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు ఉద్యోగ విరమణ పొందినవారికి సింగరేణి సంస్థ సి పి ఆర్ ఎం ఎస్ (కాంట్రిబ్యూటరీ పోస్ట్ రిటైర్మెంట్ మెడికల్ స్కీం) క్రింద ఇచ్చే మెడికల్ కార్డును అందజేశారు. కార్యక్రమంలో పర్సనల్ విభాగధిపతి బి.సుదర్శనం ఉన్నారు.

## యాది మల్లేష్ ను పరామర్శించిన కొండూరు



రాజన్న సిరిసిల్ల / ముస్తాబాద్ /జనవరి-05(అక్షరం న్యూస్)

ముస్తాబాద్ మండలం తెర్లుమద్ది గ్రామంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉల్లీ యాది మల్లేష్ ఆత్మమ్మ గత వారం రోజుల క్రితం మృతి చెందడం తో వారి కుటుంబాన్ని కొండూరు రవీందర్ రావు పరమర్శించారు. వారి కుటుంబం కు ప్రగాఢ సానుభూతి ని తెలిపారు వీరి వెంటఃగ్రామసర్పంచ్ బైతి దుర్గమ్మ, నవీన్, మాజీ సర్పంచ్ ఈసారి కృష్ణ బీ ఆర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కొమ్మెట రాజలింగం, వార్డు సభ్యులు కొండా విష్ణు,బీ ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు గడ్డ మీద రాంచంద్రం గోక నర్సయ్య తదితరులు ఉన్నారు.

## పాలకవర్గానికి ఘనమైన సన్మానం

ఓదెల/పెద్దపల్లి జనవరి 05(అక్షరం న్యూస్)

ఓదెల మండలం లోని కనగర్తి గ్రామలో నూతన పాలకవర్గాన్ని ఘనంగా సన్మానించిన పాఠశాల ఉపాధ్యాయులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఎన్నిక ప్రజా ప్రతినిధులు ప్రజల సహకారం తీసుకుంటూ సమన్వయంతో రాజకీయా జీవితంలో రాణించాలని ,గ్రామ అభివృద్ధికి బాటలు వేస్తూ, సుపరిపాలన చేస్తూ గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చి దిద్ది మంచి పేరు తెచ్చుకోవాలని మరియు ప్రజల మన్ననలను పొందాలని అభిలాషించారు. సర్పంచ్ ఉప సర్పంచ్ ఇద్దరూ మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తూ, వినూత్న బోధన చేస్తూ నాణ్యమైన విద్య అందించాలన్నారు. అన్నారు. విద్యార్థులను మంచి మానవ వనరులుగా తీర్చిదిద్దాలని, వారు భవిష్యత్తులో దేశ సంపదగా తయారవ్వాలని కోరారు. పదవ తరగతి విద్యార్థులు రాబోయే పబ్లిక్ పరీక్షలందు మంచి మార్కులు సాధించాలని కోరారు విద్యార్థులు పొద్దున్నే లేచి మెడిటేషన్ చేయాలన్నారు. బాగా చదువుకోవాలని ,ప్రతి విద్యార్థికి ఒక లక్ష్యం ఉండాలని కోరారు. ఉపాధ్యాయులకు , తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు వై రమేష్ సర్పంచ్ చొప్పరి సంధ్యారాణి ఉపసర్పంచ్ మచ్చ సాయి రాణి ఉపాధ్యాయులు మొండయ్య రామ్ చంద్రం , స్వప్న , రజిత వెంకటస్వామి , లక్ష్మణ్ ప్రవీణ్ హఫీజ్ , విద్యార్థులు,మరియు వార్డు మెంబర్లు పాల్గొన్నారు.



# ఇసుక లోడింగ్‌లో నిబంధనలు పాటించాలి





- తేడాలు వస్తే సహించేది లేదు..
- అక్రమాలకు పాల్పడితే కఠినంగా వ్యవహరిస్తాం..
- క్వారీ వద్ద ప్రతి చోట సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి..
- -జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం
- టీజీఎండిసి సిబ్బందికి సూచన..

కరీంనగర్/వీణవంక/జనవరి 05/అక్షరం న్యూస్:

వీణవంక మండలం చల్లూరు లో ఇసుక క్వారీ తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం పచ్చునూరు, మామిడాల పల్లి లో ఇసుక చెక్ పోస్ట్ ల పరిశీలన..టీజీ ఎండిసి సిబ్బంది ఇసుక క్వారీ వద్ద ఇసుక లోడింగ్ చేసే సమయంలో ప్రభుత్వ నిబంధనలు కచ్చితంగా పాటించాలనీ, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే మాత్రం కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పమేలా సత్పతి పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం హెచ్చరించారు. ఇసుక రవాణా సందర్భంగా అక్రమాలకు తావు లేకుండా ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించాలని ఆదేశించారు. అక్రమాలకు పాల్పడితే మాత్రం ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. సోమవారం రాత్రి వీణవంక మండలం చల్లూరు లోని టీజీఎండిసి ఇసుక క్వారీ వేయింగ్ బ్రిడ్జి పనితీరును జిల్లా కలెక్టర్ పోలీస్ కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఇసుక లారీ లోడింగ్ వేయిట్ ను స్వయంగా పరిశీలించారు. క్వారీ సిబ్బంది నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా వే బిల్లులు డీడీలు, రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిపి సిబ్బందికి సూచనలు చేశారు. ప్రతి లారీ ఇసుక లోడింగ్ కు వచ్చే సమయంలో లారీలను వేయిట్ చేయాలని లోడింగ్ అయిన తర్వాత మళ్లీ ఒకసారి వేయిట్ చేయాలని సూచించారు. ఇసుక రవాణా చేసే ప్రతి లారీ ఎంట్రీ ఎగ్జిట్ వివరాలను సాండ్ ఆడిట్ యాప్ లో కచ్చితంగా నమోదు చేయాలన్నారు. రికార్డుల్లో ఎలాంటి తేడాలు ఉన్నా ఉపేక్షంచేది లేదన్నారు. ఇసుకను తరలించే సమయంలో లారీ డ్రైవర్లు తప్పనిసరిగా ఇసుకపై టార్పాలిన్ కవర్లు కప్పి తీస్కుళ్లాలని సూచించారు. దీనివల్ల ఇసుక రోడ్డుపై పడకుండా ఉంటుందని వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తవన్నారు. కస్టమర్లు డిడి చెల్లించిన ప్రకారం ఇసుక లోడింగ్ చేయాలని ఎక్కడైనా తేడాలు వస్తే కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. ఈ విషయంలో క్వారీ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని అదేవిధంగా ఇసుక లారీల డ్రైవర్లు అన్ని జాగ్రత్తలు పాటించాలనీ సూచించారు. లోడింగ్ వెయిటింగ్ చేసే సమయంలో సిసి _మెరాలో రికార్డు అయ్యేలా పర్యవేక్షంచాలని ఆ మేరకు సీసీ_మెరాలను ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. లోడింగ్. లారీల వివరాల నమోదు చేసే గదిలో సీసీ_మెరాలు అవసరమైన కంప్యూటర్లు అన్ని సక్రమంగా ఉండేలా చూసుకోవాలని పేర్కొన్నారు. ప్రతిదీ రికార్డు అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఎక్కడా ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తతతో విధులు నిర్వర్తించాలని సూచించారు. లోడింగ్ విషయంలో ఎక్కడ కూడా నిబంధనలు అతిక్రమించవద్దని కలెక్టర్ సిపి సిబ్బందికి స్పష్టం చేశారు. అంతకుముందు వీణవంక మండలం మామిడాల పల్లి, మానకొండూరు మండలం పచ్చునూరు గ్రామాల్లో ఇసుక చెక్ పోస్టులను కలెక్టర్ సిపి పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ రికార్డులను తనిఖీ చేశారు. ప్రతి ఇసుక లారీ కి సంబంధించిన వే బిల్లులు డీడీలు జాగ్రత్తగా పరిశీలించాలని ఆదేశించారు. తద్వారా అక్రమ రవాణా చేసే వాహనాలను నియంత్రించాలని పేర్కొన్నారు. అక్రమ ఇసుక రవాణా అక్రమ ఇసుక నిల్వలను అరికట్టేందుకు జిల్లా యంత్రాంగం నిరంతరం కృషి చేస్తుందని ఈ మేరకు అధికారులు సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని కలెక్టర్ సిపి సూచించారు. ట్రైనీ ఐ పీ ఎస్ సోహం సునీల్, హుజురాబాద్ ఏసిపి మాధవి, వీణవంక మానకొండూరు తహసీల్దార్లు అనుపమ, విజయ్ టీజీఎండిసి ప్రాజెక్ట్ ఆఫీసర్ వినయ్ కుమార్ పలువురు అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వెనిజులా అధ్యక్షుడు మధురోను వెంటనే విడుదల చేయాలి



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)జనవరి 5:

అంతర్జాతీయ నిబంధనలను తుంగలో తొక్కి ఆక్రమంగా నిర్బందించిన వెనిజులా అద్యక్షుడు మధురోను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సిపిఎం నాయకులు సోమవారం అందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ యుద్ధ ఉన్మాదాన్ని ప్రజస్వామ్య పరిరక్షణ వాదులందరూ ముక్త కంఠంతో తీవ్రంగా ఖండించాల్సిన అవసరం ఉందని అన్నారు. కార్య క్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గంగాపురం మహేందర్, సిఐటియు మండల కన్వీనర్ పొదల నాగరాజు, కడారి ఐలయ్య, నానునాయక్, కడారి అంజనేయులు, శ్రీశైలం, రాజు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎంపి వైద్యుడు కొండ శ్రీనివాస్ కు ఘనంగా సన్మానం



కరీంనగర్, తిమ్మాపూర్ జనవరి 05 (అక్షరం న్యూస్)

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల గ్రామీణ వైద్యుల సంక్షమ సంఘం ఉపాధ్యక్షుడిగా నియమితులైన మల్లాపూర్ గ్రామానికి చెందిన కొండ శ్రీనివాసును గ్రామ మాజీ ఉపసర్పంచ్ బుడిగే పర్శరాములు గౌడ్ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పర్శరాములు గౌడ్ మాట్లాడుతూ మెరుగైన వైద్య సేవలను అందించడంలో గ్రామీణ వైద్యుల సేవలు అభినందనీయమని, కరోనా సమయంలో కూడా అందుబాటులో ఉండి సేవలు అందించారని కొనియాడారు. పనిచేసే తత్వం, అంకిత భావం ఉన్నత స్థానాలకు చర్చిస్తాయని అభినందించారు.

## లక్కకారికాపు నూతన కమిటీ ఎన్నిక



కాల్వ శ్రీరాంపూర్/పెద్దపల్లి జిల్లా/జనవరి 5 అక్షరం న్యూస్:మండలంలోని గంగారం గ్రామపంచాయతీ పరిధిలో గల విశన్నపల్లి గ్రామంలో లక్కమారి కాపు కుల సంఘం ఎన్నికలు నిర్వహించారు గౌరవ అధ్యక్షలు కొనుకటి మల్లారెడ్డి ఆధ్వర్యంలో సంఘం ఎన్నికలు నిర్వహించారు అధ్యక్షలుగా ముస్కు దేవయ్య మల్లారెడ్డి, ఉపాధ్యక్షలు అనుముల భీమా స్వామి, ప్రధాన కార్యదర్శి ముస్కు కొండల్ రెడ్డి, సహాయ కార్యదర్శి పెంతల రమేష్, కోశాధికారి అనుముల చంద్రయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లక్కమారి కాపు సంఘం ప్రజలు మమ్మలను నియమించడం సంతోషకరమని మా వంతు ప్రయత్నం గా కుల సంఘం అభివృద్ధికి తోడ్పడతామని రాబోయే రోజులలో కుల సంఘం సభ్యులకు అందుబాటులో ఉంటూ వారికి తోడ్పాటు అందిస్తూ సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు బాడీ మెంబర్లుగా అనుముల సంజీవులు, ముస్కు బుచ్చయ్య, ముస్కు అంజయ్య, ముస్కు తిరుపతి, మేడిద లింగారెడ్డి ,ముఖ్య సలహాదారులుగా మంద రాజిరెడ్డి, ఆవుల రామన్న, దండ రామన్న ,అనుముల రాజిరెడ్డి ఎన్నుకోబడ్డారు ఈ కార్యక్రమంలో గుడి చైర్మన్ రామన్న, కోశాధికారి ముస్కు సతీష్, అనుముల రాజు, ముస్కు అనంతయ్య, కొనుకటి సంపత్, ముస్కు సంపత్, లక్కమరి కాపు కుల సంఘం సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## నవ చైతన్య యూత్ సభ్యుల నూతన కమిటీ ఎన్నిక

- అధ్యక్షలుగా ముసుకు దండ రామన్న

ఉపాధ్యక్షలుగా ముసుకు అనంతరెడ్డి

కాల్వ శ్రీరాంపూర్/ పెద్దపల్లి జిల్లా/ జనవరి 5/అక్షరం న్యూస్:మండలంలోని గంగారం పరిధిలో గల ఉషన పల్లె గ్రామ నవ చైతన్య యూత్ సభ్యుల కమిటీ ఎన్నిక నిర్వహించారు అధ్యక్షలుగా ముస్కు దండ రామన్న, ఉపాధ్యక్షలు ముస్కు అనంతరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎరుకల రాజేందర్, సహాయ కార్యదర్శి ముస్కు బుచ్చయ్య, కోశాధికారిగా ముస్కు అశోక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాపై నమ్మకంతో మమ్ములను ఎన్నుకున్న సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు అలాగే తమ వంతుగా యూత్ సభ్యుల అభివృద్ధికి తోడ్పడతామని అలాగే రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు బాడీ మెంబర్లు గా ముస్కు అంజయ్య, ముస్కు కొండల్ రెడ్డి, పెండ్లి రాజిరెడ్డి, నాగిరెడ్డి శ్రీనివాస్, మేడిదరెడ్డి ఎన్నుకోబడ్డారు ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



## కిష్టంపేట సర్పంచ్ ని సన్మానించిన ఎంపీ గడ్డం వంశీ



కాల్వ శ్రీరాంపూర్/పెద్దపల్లి జిల్లా/జనవరి 5 అక్షరం న్యూస్:పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ సోమవారం మండలంలోని పలు గ్రామాలలో పర్యటించారు ఈ సందర్భంగా మండలంలోని కిష్టంపేట గ్రామ సర్పంచ్ పురుషోత్తం భాగ్య రవి మరియు వార్డు సభ్యులు గీస రాజు మర్యాదపూర్వకంగా కలిశారు నూతన ఎన్నికైన సర్పంచిని మరియు వార్డు సభ్యుని గడ్డం వంశీకృష్ణ శాలువతో ఘనంగా సన్మానించి అభినందలు తెలిపారు ఈ సందర్భంగా ఎంపి గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ గ్రామపంచాయతీలే గ్రామీణ అభివృద్ధికి పునాది అని అన్నారు ప్రజా ప్రతినిధులు పరస్పర సమన్వయంతో పనిచేస్తే గ్రామాల్లో సుస్థిర అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు

## నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్



కాల్వ శ్రీరాంపూర్/పెద్దపల్లి జిల్లా/ జనవరి 5/అక్షరం న్యూస్:మండల కేంద్రంలో సోమవారం అంబేద్కర్ విగ్రహం వద్ద బిజెపి మండల అధ్యక్షుడు చిలువేరు సంపత్ కుమార్ ఆధ్వర్యంలో మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ తో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రం నిధులతో గ్రామ పంచాయతీల అభివృద్ధి జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు షిలారపు పర్వతాలు బిజెపి నాయకులు ఈర్ల శంకర్, బిజెపి మండల అధ్యక్షుడు చిలువేరు సంపత్ కుమార్, గుడ్ల సతీష్, కారుపాకల శంకర్, కజం రజిత,రాగుల రాజ్ కుమార్, దుస్స సాయి, తదితరులు పాల్గొన్నారు

## రైతు మహిళలతో కలిసి వరినాట్లు వేసిన ఎంపీ గడ్డం వంశీ

**మధ్యాహ్న భోజనం కూడా కార్మిక మహిళలతో కలిసి చేసిన ఎంపీ**



కాల్వ శ్రీరాంపూర్/పెద్దపల్లి జిల్లా/జనవరి 5/అక్షరం న్యూస్:మండలంలోని గంగారం గ్రామంలో సోమవారం పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ పర్యటించారు.ఈ సందర్భంగా గ్రామ శివారులో రైతు మహిళలతో కలిసి పొలంలోకి దిగి వరినాట్లు వేశారు. రైతుల కష్టసుఖాలను ప్రత్యక్షంగా అనుభవిస్తూ వ్యవసాయ పనుల్లో పాల్గొన్న ఎంపీ చర్యలు గ్రామస్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి.వరినాట్ల అనంతరం అక్కడే పనిచేస్తున్న మహిళా కార్మికులతో కలిసి ఎంపీ మధ్యాహ్న భోజనం చేశారు. నేలపైనే కూర్చొని సాధారణ భోజనం చేస్తూ రైతు కుటుంబాల జీవన విధానాన్ని దగ్గరగా తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మహిళా రైతులతో మమేకమై సాగునీటి సదుపాయాలు, పంట పెట్టుబడులు, కూలీల కొరత, ఉపాధి సమస్యలపై చర్చించారు. రైతులు చెప్పిన సమస్యలపై స్పందించిన ఎంపీ గడ్డం వంశీకృష్ణ, వాటిని ప్రభుత్వ దృష్టికి తీస్కుళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు.రైతుల శ్రమకు గౌరవం ఇవ్వడమే నిజమైన ప్రజాప్రతినిధి ధర్మం. పొలంలో చెమట చిందిస్తేనే రైతు జీవితం అర్థమవుతుంది” అని ఎంపీఅన్నారు.రైతుల సంక్షమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, వ్యవసాయం అభివృద్ధి చెందేలా అవసరమైన అన్ని సహాయ సహకారాలు అందిస్తామని ఎంపీ భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, గ్రామ పెద్దలు, రైతులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎంపీడీవో రామ్మోహన చారిని సన్మానించిన సర్పంచ్ రామచంద్రారెడ్డి



కాల్వ శ్రీరాంపూర్/పెద్దపల్లి జిల్లా/ జనవరి 5 అక్షరం న్యూన్ : మండలంలోని ఇప్పలపల్లి గ్రామ సర్పంచ్ జిన్న రామచంద్రారెడ్డి సోమవారం మండల ఎంపీడీవో కార్యాలయానికి వెళ్లి ఎంపీడీవో రామ్మోహన చారిని ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఎంపీడీవో రామ్మోహన చారి మాట్లాడుతూ ఇప్పలపల్లి గ్రామపంచాయతీ అభివృద్ధికి అలాగే గ్రామ ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా కృషిచేసి గ్రామ ప్రజల మన్ననాలు పొందాలని సూచించారు ఈ క్రమంలో తనను సన్మానించినందుకు ఎంపీడీవో ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

# వైరా మండలంలో యూరియా కూపన్లు రైతులకు పంపిణీ చేస్తున్న ఎస్సై పుష్పాల రామారావు





**•ఏఓ మయన్ మంజూఖాన్..**

**•సర్పంచ్ మేడా హేమీమా చక్రపాణి**

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 5 వైరా ( అక్షరం న్యూస్) వైరా మండల పరిధిలోని లింగనపాలెం, విప్పలమడక, గన్నవరం, గోవిందపురం గ్రామాల్లో యూరియా పంపిణీ చేయడం జరిగింది. పంపిణీ కార్యక్రమం ఉదయం 6 గంటల నుండి ఏఈవోలు ముందస్తుగా గ్రామాలలో యూరియా కూపన్స్ రైతులకి డిస్ట్రిబ్యూట్ చేయడం జరిగిందన్నారు. తదనంతరం వెంటనే రైతులు సొసైటీలో యూరియా తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి మయన్ మంజూఖాన్, వైరా మండల తహసీల్దార్ సిహెచ్ సురేష్ ఎంపీడీఓ బి సక్రియ, వైరా సబ్ ఇన్స్పెక్టర్స్ పుష్పాల రామారావు, పవన్ లు పర్యవేక్షంచారు. సోమవారం కూపన్స్ ద్వారా మండలంలో 1400 యూరియా బాగ్స్ డిస్ట్రిబ్యూట్ చేయడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి మాయన్ మంజూఖాన్ తెలియజేశారు. సరిపడనంత ఉన్నదని రైతులు కృత్రిమ కొరతను దయచేసి సృష్టించవద్దని మండల వ్యవసాయ అధికారి కోరారు . అవసరమైన రైతులు మాత్రమే యూరియా తీసుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా సర్పంచులు మేడా హేమి మా చక్రపాణి ,రంగిశెట్టి కళావతి చంగళ పరశురాములు, కారుమంచి యేసు వ్యవసాయ విస్తరణ అధికారులు సైదులు వాసంతి, కీర్తి పంచాయతీ సెక్రటరి లు గ్రామ పాలన అధికారులు పాల్గొన్నారు.



# ప్రజల భాగస్వామ్యంతో గ్రామ అభివృద్ధికి కృషి చేస్తా

**సర్పంచ్ పెరిక నాగేశ్వర రావు (చిన్నబ్బాయి)**



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జనవరి 5 /తల్లాడ (అక్షరం న్యూస్)

తల్లాడ మేజర్ గ్రామ పంచాయితీ సర్పంచ్ పెరిక.నాగేశ్వర రావు (చిన్నబ్బాయి) ఇటీవల శబరిమల వెళ్ళి అయ్యప్ప స్వామి దర్శనం అనంతరం సోమవారం తల్లాడ మేజర్ గ్రామ పంచాయితీ కి రావడం జరిగింది. గ్రామ పంచాయితి సెక్రటరీ, గ్రామ పంచాయితీ సిబ్బంది ల తో పంచాయితీ కి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ పెరిక నాగేశ్వర రావు మాట్లాడుతూ తల్లాడ ప్రజల నాయకుల సలహాలు సూచనల ప్రకారం మేజర్ గ్రామ పంచాయితీ నీ అభివృద్ధి పదంలో ఉండేలా కృషి చేస్తానని,నాతో పాటు పాలకవర్గం కూడా అందరూ కృషి చేయాలని కోరారు. గ్రామం లో ఉన్న సమస్యలను కూడా వాటిని త్వరితగతిన పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని అన్నారు. నాయకులు, వార్డు మెంబర్లు సర్పంచ్ కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ యస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు రెడ్డెం వీర మోహన్ రెడ్డి, మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ ధూపాటి భద్ర రాజు, టిడిపి మండల అధ్యక్షుడు సరికొండ శ్రీనివాసరాజు, ఉపసర్పంచ్ కర్నాటి. లక్ష్మ రెడ్డి, వార్డు సభ్యులు వేమిరెడ్డి చిన్న కృష్ణారెడ్డి, కమాల్, తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ కలెక్టర్ గా పదోన్నతి పొందిన తహసిల్దారుకి ఘన సన్మానం

**సన్మానిస్తున్న ఇప్పలపల్లి గ్రామ సర్పంచ్ జిన్న రామచంద్ర రెడ్డి**



కాల్వ శ్రీరాంపూర్/ పెద్దపల్లి జిల్లా/ జనవరి 5 /అక్షరం న్యూస్:మండల తాహసిల్దారుగా విధులు నిర్వహిస్తున్న పుల్లూరు జగదీశ్వర్ రావుకు డిప్యూటీ కలెక్టర్ గా పదోన్నతి పొందిన సందర్భంగా కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ఇప్పలపల్లి గ్రామ సర్పంచ్ జిన్న రామచంద్రారెడ్డి సోమవారం తహసిల్దార్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి శు భాకాంక్షలు తెలిపారు అనంతరం రానున్న రోజుల్లో మరెన్నో పదవులు అలంకరించాలని కోరారు

# ఖమ్మం నగరంలో ఐదులక్షల గొంతుకల రణన్నినాదం





**•18న ఖమ్మంలో చారిత్రాత్మక సభ**

**•కమ్యూనిస్టు ఉద్యమానికి దిశానిర్ధేశం వందేళ్ల ముగింపు ఉత్సావాలు.**

**•పోరాటాలు, త్యాగాలతో నిండిన సిపిఐ వందేళ్ల చరిత్ర.**

**•మూడోరోజు లక్ష్మదేవిపల్లి మండలంలో ఉత్సాహంగా ప్రచారజాతా.**

**•సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా.**

**భద్రాద్రి కొత్తగూడెం /**

లక్ష్మదేవిపల్లి / జనవరి 5/ అక్షరం న్యూస్ – : జనవరి 18న ఖమ్మం నగరంలో సిపిఐ శతవసంతాల ముగింపుసభ ఐదు లక్షల గొంతుకల రణన్నినాదమని, భవిష్యత్తు ప్రజా పోరాటాలకు ఖమ్మం సభ ప్రేరణగా నిలవబోతోందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్_ సాబీర్ పాషా అన్నారు. ఖమ్మం బహిరంగ సభ విజయంతంకోసం సిపిఐ జిల్లా సమితి చేపట్టిన ప్రచార జాతా మూడోరోజైన సోమవారం ల క్ష్మ దే వి ప ల్లి మండలంలో జరిగింది. మండలంలోని అనిశెట్టిపల్లి, సీతారాంపురం గ్రామ సెంటర్లలో జరిగిన సభల్లో సాబీర్ పాషా మాట్లాడారు. వందేళ్ల కమ్యూనిస్టు చరిత్రను కేవలం జ్ఞాపకంగా కాకుండా భవిష్యత్ పోరాటాలకు పునాది చేయాల్సిన అవసరం ఉందన్నారు. సిపిఐ శతాబ్ద కాల చరిత్ర ప్రజల కోసం చేసిన త్యాగాలు, పోరాటాలతో నిండి ఉందని ఆయన అన్నారు. కార్మికులు, రైతులు, పేదల హక్కుల కోసం కమ్యూనిస్టు పార్టీ నిరంతరం పోరాడుతోందని పేర్కొన్నారు. దేశంలో పెరుగుతున్న అసమానతలు, ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఐక్య పోరాటాలు అవసరమని పిలుపునిచ్చారు. జనవరి 18న జరిగే బహిరంగ సభకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుంచి ప్రజలు దండుగా కదలిరావాలని ఆయన కోరారు. ఈ సభ కమ్యూనిస్టు ఉద్యమానికి దిశానిర్దేశం చేసే చారిత్రాత్మక సభగా నిలవబోతోందని అన్నారు. ప్రచారజాతలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు ముత్యాల విశ్వనాథం, కల్లూరి వెంకటేశ్వర్ రావు, చంద్రగిరి శ్రీనివాసరావు, ఫహీయం, దీటి లక్ష్మపతి, అజిత్, నూనావత్ గోవిందు, జర్పుల ఉపేందర్, బిబి, సపావట్ రవి, జలీల్ పాషా, మోహన్ తదితరులు పాల్గొన్నారు.



# ఇప్పలపల్లి అంగన్వాడి కేంద్రంలో అక్షరాభ్యాసం

## చిన్నారులతో అక్షరాలు దిద్దించిన సర్పంచ్ జిన్న రామచంద్ర రెడ్డి



కాల్వ శ్రీరాంపూర్/పెద్దపల్లి జిల్లా/జనవరి 5/అక్షరం న్యూస్:మండలంలోని ఇప్పలపల్లి గ్రామంలో 5 ఏళ్లలోపు చిన్నారులను అంగన్వాడి కేంద్రంలో చేర్పించి పిల్లల ఉజ్వలమైన భవిష్యత్తుకు బాటలు వేయాలని ప్రభుత్వాలు కల్పించే అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఇప్పలపల్లి సర్పంచ్ జిన్న రామచంద్ర రెడ్డి కోరారు సోమవారం గ్రామ పరిధిలో ఉన్న అంగన్వాడి కేంద్రంలో కొత్తగా చేరిన పిల్లలకి అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ జిన్నా రామచంద్ర రెడ్డి, ఉపసర్పంచ్ జిల్లాల సంధ్యా వేణు, మరియు వార్డు సభ్యులు జిల్లాల అశ్వని,శిరీష, సురేష్,కుమార్ అనూష,రాజు, అజయ్, అంగన్వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# మున్సిపాలిటీ ఎన్నికలను తీసుకొచ్చిన ఘనత కూనంనేనిదే

- రానున్న కార్పోరేషన్ ఎన్నికల్లో సిపిఐ మిత్రపక్షల అభ్యర్థులను గెలిపించండి.
- ఈ ప్రాంత ప్రశాంతత సిపిఐతోనే సాధ్యం.
- దోపిడీ దౌర్జన్యంలేని పాల్వంచ కోసం కృషి.
- ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా అభివృద్ధిలో రాజీ పడేది లేదు.
- సిపిఐ వందేళ్ల ఉత్సవ ముగింపుకు వేలాదిగా తరలాలి.
- పాల్వంచకు చేరుకున్న సిపిఐ ప్రచారజాత.

**•సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా.**



భద్రాద్రి కొత్తగూడెం /పాల్వంచ / జనవరి 5 / అక్షరం న్యూస్ – :

గత 20 సం.లుగా ఎన్నికలు లేక అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న పాల్వంచను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కార్పోరేషన్ ఎన్నికలు తీసుకొచ్చిన ఘనత ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావుదే అని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా అన్నారు. సిపిఐ శత వసంత ఉత్సవాల ముగింపు సందర్భంగా జిల్లాలో నిర్వహిస్తున్న ప్రచార జాత సోమవారం రాత్రి పాల్వంచకు చేరింది. ఈ సందర్భంగా జాతాకు నవభారత్ సెంటర్ వద్ద భారీ స్వాగతం పలికారు. అనంతరం పట్టణంలో వందలాది వాహనాలతో దమ్మపేట సెంటర్ నుండి అంబేద్కర్ సెంటర్ మీదుగా నటరాజ్ సెంటర్, శాస్త్రిరోడ్, రాజీవ్ గాంధీ రోడ్, కూరగాయల మార్కెట్ నుండి పోస్టాఫీస్ సెంటర్కు చేరుకుంది. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజకీయ లబ్దికోసం గత ప్రజాప్రతినిధులు పాల్వంచ మున్సిపాలిటీకి ఎన్నికలు జరగకుండా అడ్డుపడ్డారని, ఎన్నికల హామీలో భాగంగా కమ్యూనిస్టు పార్టీ ఎంఎల్ఏ గా తనను గెలిపిస్తే పాల్వంచకు ఎన్నికలు నిర్వహిస్తానని హామీ ఇచ్చిన కూనంనేని దానిని నిలబెట్టుకున్నారని చెప్పారు. పాల్వంచ సమగ్రాభివృద్ధికి సిపిఐ కట్టుబడి ఉందని, ఈ ప్రాంత ప్రశాంతత, దోపిడీ, దౌర్జన్యం, లంచగొండి తనం లేని పాలన సిపిఐతోనే సాధ్యమని చెప్పారు. శాశ్వత మంచినీటి పరిష్కారానికి అమృత్ స్కీంలో భాగంగా రూ.50 కోట్ల నిధులతో త్వరలో పనులు ప్రారంభం కానున్నాయని, కార్పోరేషన్ ఏర్పాటుతో ఇప్పటికే ఈ ప్రాంతానికి రూ.100 కోట్ల అభివృద్ధి నిధులు వచ్చాయని, దశాబ్దాల సమస్యను పరిష్కరించేందుకు కూనంనేని పాటుపడతున్నారని చెప్పారు. పాల్వంచలో 800 మెగావాట్ల సమార్థ్యం గల రెండు విద్యుత్ ప్లాంట్లు మంజూరయ్యాయని, దీంతో యువతకు ఉపాధి అవకాశాలు మెండుగా లభిస్తాయని చెప్పారు. పాల్వంచ సమీపంలో దేశం గర్వించే డా.మన్మోహన్ సింగ్ ఎర్త్ యూనివర్సిటీని నెలకొల్పారని, చదువుల కోసం దేశ విదేశాల నుండి విద్యార్థులు, శాస్త్రవేత్తలు ఇక్కడకి తరలిరానున్నారన్నారు. కమ్యూనిస్టు పార్టీ ఎంఎల్ఏగా అసెంబ్లీలో అడుగుపెట్టిన కూనంనేని సాంబశివరావు ఈ ప్రాంత సమగ్రాభివృద్ధికి చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని, రాబోయే కార్పోరేషన్ ఎన్నికల్లో సిపిఐ, మిత్రపక్షల అభ్యర్థులను గెలిపించుకోవడం ద్వారా మరింత అభివృద్ధికి పాటుపడాలని కోరారు. ఖమ్మం కేంద్రంగా ఈనెల 18న ఐదు లక్షల మందితో జరిగే సిపిఐ శత వసంత ఉత్సవాల ముగింపు సభకు ఈప్రాంతం నుండి పెద్ద ఎత్తున తరలి రావాలని కోరారు. ఈ వందేళ్ల సుదీర్ఘ కమ్యూనిస్టు ప్రయాణం ఎన్నో ఒడిదుడుకుల నడుమ సాగిందని, రాబోయే వందేళ్లు కూడా ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా నూతన ఉత్తేజంతో ముందుకు సాగుదామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, కల్లూరి వెంకటేశ్వరరావు, నాయకులు అడుసుమిల్లి సాయిబాబా, వీశంశెట్టి పూర్ణ చంద్రరావు, ఉప్పుశెట్టి రాహుల్, ఎస్కే ఫాయూమ్, గుండాల నాగరాజు, విశ్వేశ్వర రావు, పద్మజ, వేముల కొండలరావు, అన్నారపు వెంకటేశ్వర్లు, వర్గా అజిత్, వేల్పుల మల్లిఖార్జున్, నిమ్మల రాంబాబు, శెనగారపు శ్రీనివాసరావు, కోరే కృష్ణ, ఎస్ఏ రహేమాన్, వల్లపు యాకయ్య, జకరయ్య, నాళ మల్లేష్, బాబూరావు, రవి, అవుల సతీష్, బానోత్ విజయ్ కుమార్, వేముల రాజశేఖర్, బిక్కూలాల్, భద్రు, రమేష్, రంజిత్, రవి, జర్పుల మోహన్, సిపిఐ సర్పంచ్లు, ఉపసర్పంచ్లు, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# కాటమయ్య రక్షణ కవచం వాడకంపై శిక్షణ



జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్), జనవరి 05:

కాటమయ్య రక్షణ కవచం వాడకంపై భాంజీపేటలోని కాటమయ్య గుడి ఆవరణలో భాంజీపేట, కోడూరు, శ్రీమన్నారయణపురం, కన్నాయిపల్లి గ్రామాల గీత కార్మికులకు సోమవారం కాటమయ్య రక్షణ కవచం జిల్లా కో-ఆర్డినేటర్ బాల్నే వెంకటమల్లయ్య శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పంపిణీ చేస్తున్న కాటమయ్య రక్షణ కవచంను తీసుకున్న ప్రతి కల్లు గీత కార్మికుడు మోకులను విధిగా ఉపయోగించ కోవాలని కోరారు. కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐలు నరేష్, సుధా మాధురి, కల్లుగీత కార్మిక సంఘం నాయకులు బాల్నే రాజయ్య, కుర్ర రాజు, నామాల యాదగిరి, పగిడిపల్లి రాజు, కృష్ణ, మాచర్ల యాదగిరి, రామచంద్రయ్య, రాజు, రవి, భరత్, సర్పంచ్ గైని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రితో కలిసి బస్సులో ప్రయాణించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్





జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 5 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

హైదరాబాద్ అసెంబ్లీ నుంచి ప్రసాద్ ఐమాక్స్ వరకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, సహచర శాసనసభ్యులతో కలిసి రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ బస్సులో ప్రయాణించారు.ప్రసాద్ ఐమాక్స్‌కు చేరుకున్న అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి సామాజిక సంస్కర్త మహాత్మా జ్యోతిబా పూలే జీవితం ఆధారంగా రూపొందించిన డబ్బింగ్ చిత్రాన్ని వీక్షంచారు.సమాజ సంస్కరణ, సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాటం చేసిన మహాత్మా జ్యోతిబా పూలే ఆశయాలు నేటి తరానికి చేరవేయాలనే లక్ష్యంతో ఈ చిత్రాన్ని వీక్షంచినట్లు నేతలు తెలిపారు. ప్రజలతో మమేకమై పాలన సాగించాలనే ప్రభుత్వ సంకల్పానికి ఈ కార్యక్రమం నిదర్శనంగా నిలిచిందని వారు పేర్కొన్నారు.

## రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మట్టా

•దయానంద్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన..

•జిల్లా మండల కార్మిక నాయకులు





ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 5 /తల్లాడ (అక్షరం న్యూస్)

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా గ్రామపంచాయతీ సత్తుపల్లి నియోజకవర్గ కార్మికులు బిల్ కలెక్టర్లు

ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షుడు ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు దాసరి చెన్నారావు గౌడ్ తల్లాడ మండలం అధ్యక్షులు ఇమ్మడి రామకృష్ణ తల్లాడ మండలం ఉపాధ్యక్షులు బొగ్గుల కృష్ణా రెడ్డి కున్నవల్లి గ్రామం కంచర్ల వెంకటేశ్వరరావు పెనుబల్లి మండలం అధ్యక్షులు కాశినేని రంగారావు మండల ఉపాధ్యక్షులు ఇజ్రాయిల్ మండల కార్యదర్శి సి మారేశ్వర రావు మండల నాయకులు జంగాల వెంకటేశ్వరరావు సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ భర్త అయిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు తినిపించి, శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

## గ్రామంలో వివిధ సమస్యలపై ఎంపీకి వినతిపత్రం ఇచ్చిన కలవేణి శ్రీనివాస్



ఓదెల/ పెద్దపల్లి జనవరి 05(అక్షరం న్యూస్)

ఓదెల రైల్వే ఓవర్ బ్రిడ్జి స్థలాన్ని సందర్శించడానికి వచ్చిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణకు ఓదెల డెవలప్మెంట్ ఫోరం ఆధ్వర్యంలో కలవేని శ్రీనివాస్ ముదిరాజ్ గ్రామ అభివృద్ధికి గ్రామ సమస్యలపై వినతి పత్రం ఇచ్చారు ఈ సందర్భంగా కలవేని శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ జిల్లాలోని అతిపెద్దప్రముఖ పుణ్యక్షత్రం అయిన ఓదెల మల్లన్న ఆలయం లో విశాఖ ట్రస్ట్ ద్వారా భక్తుల వసతి కోసం గెస్ట్ హౌస్ మరియు ఓపెన్ షెడ్లు నిర్మాణం చేసే విధంగా చూడాలని ప్రయాణికుల ఇబ్బంది దృష్టిలో పెట్టుకొని ,డి86 కల్వర్టు దగ్గర ప్రయాణికుల కోసం బస్ షెల్టర్ నిర్మించాలని, ఓదెల పోస్ట్ ఆఫీస్ ను సబ్ హెడ్ పోస్ట్ ఆఫీస్ గా మార్చాలని, ఓదెలలో 50 పడకల ఆసుపత్రి ఏర్పాటు చేయించాలని విన్నవించడం జరిగిందని అన్నారు దీనికి స్పందిస్తూ తప్పకుండా అభివృద్ధి కోసం సహకరిస్తానని ఎంపీ వంశీకృష్ణ స్పందించినట్టు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కలవేని శ్రీనివాస్ ముదిరాజ్, ముంజాల మధు, డాక్టర్ వెంకన్న, శేషు మూర్తి, రమేష్ బాబు, చరణ్ తదితరులు పాల్గొన్నారు

# ఎన్‌టీపీసీ రామగుండంలో ఫిట్‌నెస్ రన్ పాల్గొన్న ఉద్యోగులు అధికారులు






జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 5 పెద్దపల్లి జిల్లా ఆశ్రమం న్యూస్

ఎన్‌టీపీసీ రామగుండంలోని ఆపరేషన్ విభాగం ఆధ్వర్యంలో ఆదివారం పీటీఎస్ ప్రాంగణంలో ఫిట్‌నెస్ రన్‌ను విజయవంతంగా నిర్వహించారు. ఉద్యోగులు, టౌన్‌షిప్ నివాసితులు ఉత్సాహంగా పాల్గొన్న ఈ కార్యక్రమం "ఆరోగ్యవంతమైన ఇంజినీర్లు ఉ సురక్షత ఆపరేషన్లు ఉ బలమైన కుటుంబాలు" అనే నినాదంతో నిర్వహించబడింది. ఉద్యోగులు, వారి కుటుంబాల్లో ఆరోగ్యకర జీవన విధానంపై అవగాహన పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం.

స్పందన క్లబ్ ప్రాంగణం నుంచి ఈ ఫిట్‌నెస్ రన్‌ను ఎన్‌టీపీసీ రామగుండంఉతెలంగాణ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ స్మి.. సమంత జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎంఎస్ అధ్యక్షురాలు రాఖీ సమంత కూడా పాల్గొన్నారు. ముసురు వాతావరణం ఉన్నప్పటికీ, రామగుండంఉతెలంగాణ కుటుంబానికి చెందిన 300కిపైగా సభ్యులు ఐదు కిలోమీటర్ల పరుగులో ఉత్సాహంగా పాల్గొని తమ ఆరోగ్యంపై ఉన్న నిబద్ధతను చాటుకున్నారు.

ఈ సందర్భంగా స్మి.. సమంత మాట్లాడుతూ, ఇటువంటి కార్యక్రమాలను తరచుగా నిర్వహించడం ద్వారా ఆరోగ్యకర జీవనశైలి అలవడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ జనరేషన్ విభాగం జీఎం (ఆపరేషన్ ఉ మెయింటెనెన్స్) ముకుల్ రాయ్, రామగుండం జీఎం (ఆపరేషన్ ఉ మెయింటెనెన్స్) మణిష్ అగర్వాల్, ముఖ్య వైద్యాధికారి డాక్టర్ ఐ.ఆర్. లహరి, రామగుండంఉతెలంగాణ ప్లాంట్‌కు చెందిన సీనియర్ అధికారులు, డీఎంఎస్ సీనియర్ సభ్యులు, యూనియన్ మరియు ఎగ్జిక్యూటివ్ అసోసియేషన్ ప్రతినిధులు హాజరయ్యారు.

కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆపరేషన్ విభాగాధిపతి ఎం.కే. ఝా మాట్లాడుతూ, ఈ కార్యక్రమం విజయవంతానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. వ్యక్తిగత ఆరోగ్యం మెరుగుపడితేనే సురక్షతమైన, సమర్థవంతమైన ఆపరేషన్లు సాధ్యమవుతాయని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా మానవ వనరుల విభాగం, వైద్య సేవల బృందం, స్పందన క్లబ్ అందించిన సహకారాన్ని ప్రత్యేకంగా ప్రశంసించారు.





# లైంగిక వేధింపుల నిరోధక చట్టం కట్టుదిట్టంగా అమలు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**పోష్ యాక్ట్ 2013 పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్...**



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 5 (అక్షరం న్యూస్)

లైంగిక వేధింపుల నిరోధక చట్టం కట్టుదిట్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో పోష్ యాక్ట్ 2013 పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పిఅబశ్రీశ్రీ. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ లైంగిక వేధింపుల నిరోధక చట్టం 2013 క్రింద పని ప్రదేశాలలో మహిళలను వేధింపులకు గురి చేయడం నేరం క్రింద పరిగణించాలని తెలిపారు. 10 మంది కంటే ఎక్కువ సిబ్బంది పని చేసే కార్యాలయాల్లో అంతర్గత ఫిర్యాదుల కమిటీలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు.అంతర్గత ఫిర్యాదుల కమిటీలో 50 శాతం మహిళలు ఉండాలని అన్నారు. 10 మంది కంటే తక్కువ సిబ్బంది ఉన్న కార్యాలయాల్లో ఏదైనా ఇబ్బందులు ఎదురైతే కలెక్టరేట్ ఆధ్వర్యంలోనీ కమీటీకి ఫిర్యాదు చేయాలని అన్నారు. ప్రభుత్వ కార్యాలయాలలో కాకుండా ఫ్యాక్టరిలు, వాణిజ్య సంస్థలు, ప్రైవేట్ సంస్థలలో అంతర్గత ఫిర్యాదు కమీటీలను నెల రోజుల లోపు ఏర్పాటు చేయాలని, లేని పక్షంలో 50 వేల రూపాయల జరిమానా విధించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.చిల్డ్రన్ హెూమ్ లో ఉండే అనాథ పిల్లలకు సంబంధిత కుల ధృవీకరణ పత్రం, ఆధార్ కార్డు, బర్త్ సర్టిఫిట్, ఆరోగ్యశ్రీ కార్డు ఉండేలా చూడాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. అనంతరం జిల్లా అధికారులతో కలిసి లైంగిక వేధింపుల నిరోధక చట్టం 2013 కు సంబంధించిన గోడ ప్రతులను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సీఈఓ దీక్ష రైనా, డీఆర్డిఓ సన్యాసయ్య, జిల్లా సంక్షమ అధికారిణి వి. విజేత, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ_. శ్రీనివాసరావు, డి.హెచ్.ఈ.డబ్ల్యూ సమ్రీన్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు




## చిన్నారిని ఆశీర్వదించినటిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 5 (అక్షరం న్యూస్)

సత్తుపల్లి : రాణి సెలెబ్రేషన్స్ ఫంక్షన్ హాల్ నందు బల్లెం చిరంజీవి, సుమలత దంపతుల ఆహ్వానం మేరకు వారి కుమార్తె మహిమ, కుమారుడు అభిషిక్త్ నూతన వస్త్రాలంకరణ వేడుకలో పాల్గొని చిన్నారులను టిజీ ఐడిసీ ఛైర్మెన్ మువ్వా విజయబాబు ఆశీర్వదించారు.ఈ వేడుకలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పొంగులేటి, మువ్వా అభిమానులు పాల్గొన్నారు.



# ఆదివాసి బీజాల సుందర శిల్పాలతో సమ్మక్క సారలమ్మ ఆలయ ప్రాంగణం





- గిరిజన సంస్కృతి సాంప్రదాయాలకు శాశ్వత చిరునామ...
- చరిత్రలో కని విని ఎరుగని రీతిలో మేడారం జాతర నిర్వహణ..
- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 5 (అక్షరం న్యూస్)

ఆదివాసీ బీజాల సుందర శిల్పాలతో మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ ఆలయ ప్రాంగణం గిరిజన సంస్కృతి సాంప్రదాయాలకు శాశ్వత చిరునామగా నిలుస్తుందని, చరిత్రలో కనీ విని ఎరుగని రీతిలో ప్రజా ప్రభుత్వం మేడారం జాతరను నిర్వహించడానికి సంకల్పించుకుందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ఆదివారం ములుగు జిల్లా ఎస్.ఎస్. తాడ్వాయి మండలం మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ దేవాలయంనకు హెలికాప్టర్ లో చేరుకున్న రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క , జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ , మహబూబాబాద్ ఎస్పీ శబరిష్ పుష్ప గుచ్చాలు ఇచ్చి ఘన స్వాగతం పలికారు.రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ లతో కలిసి ఆలయ ప్రాంగణ ల్యాండ్ స్కేపింగ్ పనులను, ప్రధాన ఆర్చి నిర్మాణ పనులు, హరిత హోటల్ జంక్షన్ సుందరికరణ, రహదారి నిర్మాణ పనులను, జంపన్న వాగు స్నాన ఘట్టాలను, లెవెలింగ్ పనులను , నీటి నిల్వ కోసం ఏర్పాటు చేస్తున్నా ఆనకట్టల నిర్మాణ పనులను పరిశీలించారు.జంపన్న వాగు వద్ద ఏర్పాటు చేసిన ఇందిరా మహిళ శక్తి బ్యాంబు చైన్ క్యాంటీన్ ను మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, మంత్రి దనసరి అనసూయ సీతక్క, కలెక్టర్ దివాకర టి.ఎస్ లతో కలిసి ప్రారంభించారు. అనంతరం మంత్రులు ఎం పి బలరాం నాయక్ తో కలిసి మేడారంలోని హరిత హోటల్ లో సంబంధిత శాఖల ఉన్నత స్థాయి అధికారులతో, గుత్తేదారులతో మేడారం జాతర అభివృద్ధి పనుల పురోగతి పై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఆలయ ప్రాకారం పిటి బీమ్స్ అమరికా పనులను, గద్దెల రాతి స్తంభాలపై బ్రాట్ లను త్వరిత గతిన ఏర్పాటు చేయాలని, ఆలయ ప్రాంగణ మరియు జాతర సివిల్ వర్క్స్, క్యూ లైన్స్ షేడ్స్ నిర్మాణం మొత్తం జనవరి 12వ తేది వరకు పూర్తి చేయాలని ఆదేశించారు.నూతనంగా నిర్మించిన రహదారులకు ఇరువైపులా సైడ్ బర్మ్ములను ఏర్పాటు చేయాలని పబ్లిక్ స్థలాలను ప్రైవేట్ వ్యక్తులు దుకాణాలు ఏర్పాటు చేసుకోవడానికి చూస్తే కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మేడారం జాతర చుట్టూ ప్రక్కల ఎక్కడ కూడా త్రాగునీటి సమస్య రాకుండా బోర్ వెల్స్ చేతి పంపులు ఏర్పాటు చేయాలని, మేడారం ప్రాంతం సంక్రాంతి పండుగ ముందు నుంచి జనవరి



31 వరకు విద్యుత్ కాంతుల వెలుగులతో భక్తులకు కనిపించాలని వాటికోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబధిత అధికారులకు సూచించారు.జాతర పరిసరాలను జోన్స్, సెక్టార్స్ వారిగా సిబ్బందిని ఏర్పాటు చేసుకొని పారిశుధ్య పనులను చేపట్టాలని , పనుల విషయంలో నిర్లక్ష్యం వహిస్తే అధికారులు ఐనా గుత్తేదారులకు ఐనా కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. అనంతరం మంత్రులు పొంగులేటి శ్రీఅబశ్రీశ్రీనివాసఅబశ్రీశ్రీరెడ్డి, సీతక్క, ఎం పి బలరాం నాయక్ లు శ్రీ సమ్మక్క సారలమ్మ తల్లులను దర్శించుకొని, ఆలయ అభివృద్ధి పనులను క్షత్ర స్థాయిలో పరిశీలించారు.అనంతరం మంత్రి పొంగులేటి శ్రీఅబశ్రీశ్రీనివాసఅబశ్రీశ్రీరెడ్డి పాత్రికేయులతో మాట్లాడుతూ.. దేశ చరిత్రలోనే కాదు ప్రపంచ చరిత్రలో గిరిజనులు సాంప్రదాయ బద్ధంగా, కోట్లాదిమంది గిరిజనేతరులు ఆరాధ్య దైవంగా పూజించే సమ్మక్క సారలమ్మ ఆలయ పునరుద్ధరణ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. అనుకున్న గడువులోగా ఆలయ పునరుద్ధరణ పనులు సాగుతున్నాయి.ఈనెల 20వ తేదీలోగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒకరోజు ముందే ఇక్కడికి వచ్చి రాత్రి బస చేసి తెల్లవారి ఉదయం ఆలయ పునరుద్ధరణ పనులు పూర్తయిన సందర్భంగా ప్రారంభించుకునే కార్యక్రమం చేపట్టబోతున్నాం అని తెలిపారు.సమ్మక్క సారలమ్మ భక్తులు సంతోషపడే విధంగా శుభవార్తగా ఈ విషయాన్ని తెలియజేస్తున్నాను. ఈ సంవత్సరం జాతరను పురస్కరించుకొని ప్రతి జాతరకు వచ్చే దాని కంటే కూడా తెలంగాణ రాష్ట్రంతో పాటు దేశంలోని రాష్ట్రాలకు చెందిన కోట్లాదిమంది భక్తులు సమ్మక్క సారలమ్మ జాతరకు విచ్చేస్తున్నారని, దానికి తగ్గట్టుగా పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు.సమ్మక్క సారలమ్మ జాతరలో మౌలిక వసతులతో పాటు అన్ని ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారని పేర్కొన్నారు. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఇక్కడే ఉండి పునరుద్ధరణ పనులను పర్యవేక్షస్తున్నారని పేర్కొన్నారు. ఆలయ పునరుద్ధరణ పనులు అనుకున్న సమయానికి పూర్తి చేసే విధంగా కృషి చేస్తున్నారు. అమ్మవార్ల దయతో ఆలయ పునరుద్ధరణ పనుల కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం ఛాలెంజ్ గా తీసుకొని చేపట్టిందని, తక్కువ సమయంలో రాతితో 200 సంవత్సరాల వరకు చెక్కుచెదరకుండా ఉండే విధంగా ఆలయ పునరుద్ధరణ పనులు చేపట్టాం అని స్పష్టం చేశారు.





## ఓదెల రైల్వే స్టేషన్లో వివిధ ఎక్ష్ప్రెస్ ట్రైన్ లో ఆపాలని ఎంపీకి శ్రీనివాస్ విజ్ఞప్తి



జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 5 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఓదెల రైల్వే స్టేషన్ సందర్శనకు వచ్చిన పెద్ద పల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీ కి సోమవారం ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా రామగుండంకు చెందిన డి యు ఆర్ సి సి సభ్యులు అనుమాస శ్రీనివాస్ జీన్స్

మెమోరాండం అందజేసి ఓదెల రైల్వే స్టేషన్లో అండమాన్ ఎక్స్ప్రెస్ కరీంనగర్ తిరుపతి ఎక్స్ప్రెస్ మరియు తిరుపతి వెళ్లే స్పెషల్ ట్రైన్ లను నిలుపుదల చేయాలని కోరారు. అలాగే రైల్వే ఓవర్ బ్రిడ్జి ప్రాంతాన్ని సర్వే చేశారుఈ కార్యక్రమంలో అనుమాస శ్రీనివాస్ జీన్స్రైల్వే అధికారులు మరియు అజ్మీర లక్ష్మణ్ ఈ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

## ఖమ్మం బీ.ఆర్.ఎస్ పార్టీకి బిగ్ షాక్

- మంత్రి తుమ్మల నాయకత్వానికి జై కొట్టిన కార్పొరేటర్లు
- బీ.ఆర్.ఎస్ పార్టీ నుంచి 5 గురు మహిళా కార్పొరేటర్లు కాంగ్రెస్ పార్టీలో చేరిక
- మంత్రి తుమ్మల నాయకత్వంలో పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సమక్షంలో గాంధీ భవన్ లో కాంగ్రెస్ పార్టీలో చేరిక



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జనవరి 5 (అక్షరం న్యూస్)

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఖమ్మం జిల్లా అభివృద్ధి ప్రదాత మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు నాయకత్వంలో రాష్ట్రంలో ఖమ్మం నియోజకవర్గం జరుగుతున్న అభివృద్ధి సంక్షమ కార్యక్రమాలు చూసి విఆర్ఎస్ పార్టీ నుంచి ఆకర్షతులై వారు పెద్ద ఎత్తున పార్టీలో చేరుతున్నారు. ఇందులో భాగంగా ఖమ్మం నగరానికి చెందిన.12 వ డివిజన్ కార్పొరేటర్ చిరుమామిళ్ళ లక్ష్మ .25 వ డివిజన్ కార్పొరేటర్ గోళ్ల చంద్రకళ.32 వ డివిజన్ కార్పొరేటర్ దోనవన్ సరస్వతి ..40.వ డివిజన్ కార్పొరేటర్ దాదే అమృతమ్మ.55 వ డివిజన్ కార్పొరేటర్ మోతారపు శ్రావణి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి పీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆహ్వానించారు.ఆధునిక ఖమ్మం రూపశిల్పి తుమ్మల నాగేశ్వరరావు సమర్ధవంతమైన నాయకత్వం సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో ఖమ్మం నగరాన్ని ప్రగతి బాటలో నిలిపేందుకు కాంగ్రెస్ పార్టీలో చేరడం సంతోషంగా ఉంది పార్టీ మారిన కార్పొరేటర్లు తెలిపారు.



## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

కరీంనగర్/వీణవంక/జనవరి 5/అక్షరం న్యూస్:

వీణవంక మండలం హిమ్మత్ నగర్ గ్రామానికి చెందిన మేక సమ్మయ్య ఇటీవల కాలంలో ఆకస్మికంగా మరణించగా వారి కుటుంబాన్ని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పరామర్శించారు. అనంతరం సమ్మయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. మీ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని ఎమ్మెల్యే సమయ కుటుంబానికి భరోసా కల్పించి ఓదార్చారు.



## నక్సలైట్స్ మారారు దొంగలు మారారు కానీ కరెంటు వాళ్ళు మార్చలేరు. ప్రేమ్ సాగర్ రెడ్డి



ఓదెల/ పెద్దపల్లి జనవరి 05(అక్షరం న్యూస్)

ఓదెల మండలంలోని అబ్బడి పల్లె గ్రామంలో కరెంట్ షాక్ తో కాడి ఎద్దు మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది స్థానిక వివరాలకు వెళ్తే మండలంలోని అబిడి పల్లి గ్రామానికి చెందిన మలవేణి సదయ్య అనే రైతు దగ్గర నుండి ఇంటి పక్కనే ఉన్న జింకిరి రవి వ్యవసాయ భూములు రవికి ఎద్దులు లేనందున మలవేన సదయ్య అనే రైతు దగ్గర నుండి జన పొలాన్ని జంబు కొట్టడం కోసం తీసుకువచ్చి కొడుతున్న తరుణంలో పక్కనే ఉన్న ట్రాన్స్ఫారానికి ఎద్దు తగిలి మృతి చెందింది ఈ విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ప్రేమ్ సాగర్ రెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్లడంతో వెంటనే రైతుకు నష్టపరిహారంగా 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారని అన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పొలాలలో ట్రాన్స్ఫర్లు దగ్గర రైతులు అప్రమత్తంగా ఉండాలని ట్రాన్స్ఫార్మర్ల చుట్టూ ఒక కంచ ఏర్పాటు చేసుకొని ఎలాంటి ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలని అదేవిధంగా రాష్ట్రంలో అందరు మారిన కరెంటు అధికారులు తీరు మారలేదని మండిపడ్డారు కరడు కట్టిన నక్సలైట్లు మారారు పోలీసులు మారారు ఇళ్లల్లో తెచ్చి బంగారం ఎత్తుల్లి దొంగలు మారారు కానీ కరెంట్ వాళ్లు మాత్రం మారడం లేదని దీనిపై ఇప్పటి వరకు ఎన్నోసార్లు విన్నవించిన వీళ్ళ తీరు మారకపోవడం బాధాకరమని మండిపడ్డారు ఇప్పటికైనా కరెంట్ అధికారులు గ్రామ గ్రామాన రైతులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేసి ఎక్కడైతే లూజ్ వైర్లు ఉన్నాయో ఎక్కడైతే ప్రమాదం పొంచి ఉందో తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ నరసింహారెడ్డి తోపాటు జింకిరి రవి మలవీణ సదయ్య తదితరులు పాల్గొన్నారు



# రామగుండం సింగరేణి ఏరియా గోదావరిఖని 11 ఇన్ క్లైన్ బొగ్గు గనిని సింగరేణి డ్రెస్ కోడ్‌లో సందర్శించిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ





ఎంపీ వంశీకృష్ణకు ఘన స్వాగతం పలికి శాలువాలతో సన్మానించిన ఆర్జీ1 జీఎం లలిత్ కుమార్, సింగరేణి అధికారులు.

జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 5 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఆర్ జీవన్ సింగరేణి 11 బొగ్గు గనిని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశి సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయనకు ఆర్జీవన్ జనరల్ మేనేజర్ లలిత్ కుమార్, ఏజెంట్ చిలకల శ్రీనివాస్ స్వాగతం పలికారు. బొగ్గు గని లోనికి(అండర్ గ్రౌండ్) వెళ్లి పని స్థలాలను పరిశీలించారు. గని ఆవరణలోని దుర్గాదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. మహిళా కార్మికులతో అధికారులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. కార్మికులను కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్న ఎంపి.

సింగరేణిలో నెలకొన్న సమస్యలను ఎంపీ దృష్టికీ తీసుళ్లిన సింగరేణి కార్మికులు. సింగరేణి కార్మికులకు సింగరేణి కార్మికులకు ఆదాయ పన్ను మినహాయింపు, మెడికల్ బోర్డు ఏర్పాటు పై ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి తో ఇప్పటికే మాట్లాడడం జరిగింది, మరో మారు వారి దృష్టికి తీసుకువెళ్తానుసింగరేణి విశ్రాంతి కార్మికులకు పదివేల రూపాయల పెన్షన్ వచ్చేలా పార్లమెంటులో ప్రస్తావించడం జరిగింది, ఈ విషయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ సీతారామన్ దృష్టికి తీసుళ్లాను. పార్లమెంట్లో అవకాశం వచ్చినప్పుడు సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై మాట్లాడటం జరుగుతుందికార్మికుల సొంతింటి కల నెరవేరేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకు వస్తానుమారుపేరుల సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నాం. ముఖ్యంగా మహిళ కార్మికుల ఎలాంటి సమస్యలు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించిన ఎంపీ వంశీకృష్ణ. నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వ పరంగా అన్ని చర్యలు చేపడుతున్నాం. సింగరేణి కార్మికుల రక్షణే ధ్యేయంగా సేఫ్ అండ్ సేఫ్టీ రక్షణ చర్యలు పాటించాలని సింగరేణి అధికారులకు సూచించారు.

## ముసాయిదా ఓటర్ జాబితా అభ్యంతరాలను లిఖితపూర్వకంగా తెలియజేయండి



జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 5 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ముసాయిదా ఓటరు జాబితా కు సంబందించి ఏవైనా అభ్యంతరాలు ఉంటే లిఖిత పూర్వకంగా సమర్పించాలని అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ కోరారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో సోమవారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ తేదీ 01.10.2025 నాటికి ఓటరుగా నమోదు అయిన వారిని ఎపిక్ ఐడి లో పేర్కొన్న చిరునామా ఆధారంగా ఆయా డివిజన్ ఓటరు జాబితాలో చేర్చడం జరిగిందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం వెబ్ సైట్ ్ట్రజూం:7/ఒవఎ.స్త్రశీజ.అఅ/జశీవతీజూశీత్మిశ్రీ.ఎశీ లో ముసాయిదా ఓటరు జాబితా ప్రదర్శించడం జరుగుతున్నదని అన్నారు. ముసాయిదా ఓటరు జాబితాకు సంబందించి ఈ నెల 9 వరకు స్వీకరించిన అభ్యంతరాలను పరిష్కరించి 10 వ తేదీన తుది జాబితా ప్రచురించనున్నట్లు తెలిపారు . ఒక్కో పోలింగ్ బూత్ కు 800 ఓట్లు ప్రాతిపదికగా ఇంటి నుండి 2 కిలో మీటర్ల దూరం లోపు ఉండేలా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. మరణించిన ఓటర్లు , రెండు చోట్ల నమోదు కాబడిన ఓటర్లు , శాశ్వతంగా వలస పోయిన ఓటర్ల వివరాలు లిఖిత పూర్వకంగా అందజేస్తే సవరణ నిమిత్తం ఎం ఆర్ ఓ కార్యాలయం దృష్టికి తీసుళ్తామని అన్నారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ అడిషనల్ కమిషనర్ మారుతి ప్రసాద్ , అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ్వర్లు , ఎ సి పి శ్రీహరి , టి పి ఎస్ నవీన్ , ఆర్ ఓ ఆంజనేయులు సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ 34వ డివిజన్ అధ్యక్షుడు భరత్ గౌడ్ జన్మదిన వేడుకలు



జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి5 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఎన్టిపిసి 34 డివిజన్ కు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బోడిగా భరత్ గౌడ్ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. కృష్ణ నగర్ లో జరిగిన ఈ కార్యక్రమంలో రామగుండం నగర పాలక కాంగ్రెస్ పార్టీ అధ్యక్షలు బొంతల రాజేష్ మరియు శ కోదండ రామాలయం చైర్మన్ గట్ల రమేష్ దేవేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.

## ఐదు డివిజన్లో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్



జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 5 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో 9, 32, 33, 34, 35 డివిజన్ లలో సోమవారం సానిటేషన్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు ) , నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ కార్యక్రమాన్ని పర్యవేక్షంచగా డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి , సానిటరీ ఇన్స్పెక్టర్లు నాగ భూషణం , సంపత్ క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ సిబ్బందికి సూచనలు చేశారు , జవాన్లు , మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.



## రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణంతో ప్రయాణికుల కష్టాలు తీరుతాయి



### రైల్వే స్టేషన్ ఆధునికరణ అయ్యేవిధంగా కృషి చేస్తా ఎంపీ గడ్డం వంశీ కృష్ణ

ఓదెల/పెద్దపల్లి జనవరి 05(అక్షరం న్యూస్) ఓదెల రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి స్థలం రైల్వే అధికారు పరిశీలించిన ఎంపీ గడ్డం వంశీకృష్ణ రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం కోసం స్థల సేకరణ మరియు రైల్వే స్టేషన్ ను తిరిగి పరిశీలించారు అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఓదెల రైల్వే స్టేషన్ ఒక్క ఆధునికరణ అంగులతో నిర్మాణం చేయడం కోసం తప్పకుండా కృషి చేస్తానని ప్రయాణికుల సౌకర్యార్థం సరి అయినటువంటి ప్లాట్ఫారం లేక నీటి సౌకర్యం లేక టాయిలెట్స్ లేక ప్రయాణికులు అనేక ఇబ్బంది పడుతున్నారని వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో దీనిపై రైల్వే శాఖ మంత్రి దృష్టికి తీసుకువెళ్లి రైల్వే స్టేషన్ అభివృద్ధికి కృషి చేస్తానని అదేవిధంగా రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం అయితే ప్రయాణికులకు ఎంతో మేలు జరుగుతుందని ప్రయాణికుల అవసరం కోసం రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేయడం జరుగుతుందని గతంలో తమ దృష్టికి రావడంతో దీనిపై కేంద్ర రైల్వే మినిస్టర్ అశ్విని వైష్ణవ్ దృష్టికి తీసుకుపోవడం జరిగిందని వెంటనే రైల్వే మంత్రి స్పందిస్తూ మీ సూచనలను తీసుకొని ఆదేశాలిస్తున్నామని తప్పకుండా మీరు కూడా వెళ్లి గ్రౌండ్ లెవెల్ లో ఏరియాను సర్వే చేయండి అని చెప్పడం జరిగిందని దాని కోసమే రైల్వే అధికారుల తోటి వచ్చి ఈ స్థల పరిశీలన చేయడం జరిగిందని త్వరలోనే రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం జరుగుతుందని అటు ఆలయానికి వెళ్ళే భక్తులు ఇటు ఓదెల గ్రామానికి వివిధ అవసరాల నిమిత్తం వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తామని అన్నారు అంతేకాదు ఈ ఓదెల మండలానికి మా తాత కాకా వెంకటస్వామి నుండి ఇప్పటివరకు మంచి అనుబంధం ఉందని ఇక్కడ ప్రజలతో అపారమైన బంధం ఉందని అది దృష్టిలో ఉంచుకొని ఓదెల గ్రామ ఓదెల మల్లికార్జున స్వామి ఆలయాన్ని ఓదెల రైల్వే స్టేషన్ను అభివృద్ధి చేస్తానని తెలియజేశారు

ఈ కార్యక్రమంలో రైల్వే అధికారులు సికింద్రాబాద్ డివిజన్ నుండి ప్రసాద్ మరియు రామగుండం రైల్వే ఏడి శశాంక్ తోపాటు స్థానిక తహసిల్దార్ దిరాజ్ కుమార్ జూనియర్ అసిస్టెంట్ అనిల్ కుమార్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ గౌతం నాయకులు అల్లం సతీష్ గుండేటి ఐలయ్య యాదవ్ సింగల్ విండో మాజీ చైర్మన్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి అల్లంకి శశి మూర్తి పచ్చిమట్ల శ్రీనివాస్ గౌడ్ గడిగొప్పుల సంతోష్ కలవేన శ్రీనివాస్ ముంజాల మధు ఇప్పనపల్లి వెంకటేష్



## సర్పంచ్ ఉప సర్పంచ్లను సన్మానించిన ఆటోయూనియన్

కరీంనగర్, తిమ్మాపూర్ జనవరి 05 (అక్షరం న్యూస్)

తిమ్మాపూర్ మండలం మల్లాపూర్ నూతన గ్రామ సర్పంచ్ మామిడి మమత – సతీష్ ఉప సర్పంచ్ రాగుల పర్శరాములు ను సోమవారం జై హనుమాన్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించి, బొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ నాయకులు మాట్లాడుతూ గ్రామాభివృద్ధి దిశగా ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేసి గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుళ్లాలని వారు ఆకాంక్షంచారు. ప్రజల విశ్వాసానికి అనుగుణంగా పనిచేసే ఆదర్శంగా నిలవాలని సూచించారు. కార్యక్రమంలో జై హనుమాన్ ఆటో యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## అంబర్ అనుకోని ఎలుకల మందు తిని వ్యక్తి మృతి



మృతిచెందిన మేకల సదయ్య ఫైల్ ఫోటో

ఓదెల/ పెద్దపల్లి జనవరి 05 (అక్షరం న్యూస్) తాగిన మత్తులో అంబాలనుకొని ఎలుకల మందు తిని మృతి చెందిన సంఘటన గుంపుల గ్రామంలో చోటుచేసుకుంది స్థానిక ఎస్సై దికొండ రమేష్ తెలిపిన వివరాల ప్రకారం పోత్క పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గల గుంపుల గ్రామానికి చెందిన మేకల సదయ్య వయసు 54 సంవత్సరాలు రోజు కూలి పనిచేసుకుంటూ జీవనం సాగిస్తూ ఉండేవాడు 4 జనవరి రోజున సుమారు 8 గంటల సమయంలో మద్యం మత్తులో అంబారు అనుకొని ఇంటిలో ఉన్న ఎలుకల మందు మింగి వాంతులు చేసుకుంటున్నాంగా కుటుంబ సభ్యులు గమనించి జమ్మికుంటలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు అనంతరం మెరుగైన వైద్యం కోసం వరంగల్ లోని ఎంజీఎం హాస్పిటల్ కు తీసుకువెళ్లారు చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందినట్లు వైద్యులు తెలిపారని కుమారుడు మేకల రాజేష్ వయసు 29 ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై దీకొండ రమేష్ తెలిపారు

## క్రిట్లో గ్రామీణ క్రీడాకారులకు మంత్రి వివేక్ అండ

- ఐఎన్టీయూసీ నేషనల్ సీనియర్ సెట్రరీ బాబర్ సలీంపాష
- నిజామాబాద్, వరంగల్ జట్ల విజయం




జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 5 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

గ్రామీణ ప్రాంత క్రీడాకారులకు మంత్రి వివేక్ వెంకటస్వామి అండగా నిలుస్తున్నారని, ఇందులో భాగంగానే ఐపీఎల్ను తలపించేలా అన్ని జిల్లాల్లో ఉన్న క్రీడాకారులను వెలికి తీసేందుకు హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ సహకారంతో కాకా మెమోరియల్ క్రికెట్ లీగ్ పోటీలు నిర్వహిస్తున్నారని ఐఎన్టీయూసీ నేషనల్ సీనియర్ సెక్రటరీ, ఎన్బిసీ మెంబర్ బాబర్ సలీంపాష అన్నారు. రామగుండం ఎన్టీపీసీలోని మహాత్మాగాంధీ స్టేడియంలో సోమవారం క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని జాతీయ స్థాయి వరకు ఎదగాలని సూచించారు. కాగా ఉదయం నిజామాబాద్, వరంగల్ జిల్లాల జట్ల మధ్య జరిగిన మ్యాచ్లో నిజామాబాద్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో ఏడు వికెట్ల నష్టానికి 170 పరుగులు చేసింది. తర్వాత బ్యాటింగ్ చేసిన వరంగల్ జట్టు 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 141 పరుగులకే పరిమితమైంది. 65 పరుగులు చేసి మూడు వికెట్లు తీసిన నిజామాబాద్ జిల్లా జట్టుకు చెందిన సాయి ప్రతీక్కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది. మధ్యాహ్నం మహబూబ్నగర్, రంగారెడ్డి జిల్లా జట్ల మధ్య పోటీ జరగగా టాస్ గెలిచిన మహబూబ్నగర్ జట్టు బ్యాటింగ్ చేసి నిర్ణీత 20 ఓవర్లలో మూడు వికెట్ల నష్టానికి 209 పరుగులు చేసింది. తర్వాత బ్యాటింగ్కు దిగిన రంగారెడ్డి జిల్లా జట్టు చేజింగ్ చేస్తూ 19.1 ఓవర్లలో ఏడు వికెట్లు కోల్పోయి 212 పరుగులు చేసి విజయం సాధించింది. వరంగల్ జట్టు క్రీడాకారుడు పెద్ది సాత్విక్ 32 బంతుల్లో నాలుగు సిక్సు, మూడు ఫోర్లతో 54 పరుగులు చేసి జట్టు విజయానికి దోహదపడగా, ఆయనకు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును బాబర్ సలీంపాషతో పాటు ఎన్టీపీసీ డీజీఎం జితేందర్ కుమార్, హెచ్ఆర్ డిపార్ట్మెంట్ ఆఫీసర్లు ప్రజ్ఞ, ఆయుషా, లీడర్లు భూమల్ల చందర్, జావెద్, సీనియర్ క్రికెటర్లు కిరణ్, సుధేష్ ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు భూమల చందర్ అందజేశారు.

## రిజర్వాయర్ లో నీరు ఉండి కూడా విడుదల చేయకపోవడం దురదృష్టకరం

- మల్కపేట్ రిజర్వాయర్ నీటిని వెంటనే విడుదల చేయాలి

-బిజెపి మాజీ కౌన్సిలర్ బోల్గం నాగరాజు గౌడ్ డిమాండ్



రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ జనవరి- 5 (అక్షరం న్యూస్):

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని మల్కపేట్ రిజర్వాయర్ నుంచి నీటిని వెంటనే విడుదల చేయాలని సిరిసిల్ల మున్సిపల్ పదవ వార్డ్ మాజీ బిజెపి కౌన్సిలర్ బోల్గం నాగరాజుగౌడ్ గ్రామ రైతులతో ప్రజావాణిలో కలెక్టర్ కు ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా నాగరాజుగౌడ్ మాట్లాడుతూ సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని చిన్నబోనాల, ముష్టిపెల్లి, పెద్దబోనాల గ్రామాలకు చెందిన రైతులకు కాళేశ్వరం ప్రాజెక్ట్ 9వ ప్యాకేజీ కింద నిర్మించిన మల్కపేట్ రిజర్వాయర్ నుంచి సంబంధిత గ్రామాల చెరువులను వెంటనే నింపాలని కలెక్టర్ కు ఇచ్చిన వినతిపత్రం లో పేర్కొన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం లో ఆరేడు సంవత్సరాల క్రితం మల్కపేట్ రిజర్వాయర్ నుంచి దిగువ ప్రాంతాలకు నీరు విడుదల చేయడానికి కాలువల నిర్మాణం కోసం రైతుల వద్ద నుంచి భూములు సేకరించినప్పటికీ కాలువ నిర్మాణం పనులు ఇప్పటికీ పూర్తి కాకపోవడం భూసేకరణ ప్రక్రియ పూర్తికాకపోవడం సంబంధిత శాఖల అధికారుల మధ్య సమన్వయ లోపం కారణంగా నేటికీ రైతులకు సాగునీరు అందకపోవడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు.కాళేశ్వరం ప్రాజెక్ట్ 9వ ప్యాకేజీ కింద కోట్ల రూపాయల ప్రజాధనంతో మల్కపేట్ రిజర్వాయర్ నిర్మించినప్పటికీ, సిరిసిల్ల మున్సిపాలిటీ పరిధిలోని చిన్నబోనాల, పెద్దబోనాల, ముష్టిపెల్లి గ్రామాల చెరువులకు మల్కాపేట రిజర్వాయర్ లో నీరు ఉండి కూడా అందకపోవడం అత్యంత దురదృష్టకరమని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఈ చెరువులపై దాదాపు 1000 ఎకరాలకు పైగా గ్రామ రైతులు వరి పంట సాగు చేసుకుంటుండగా పంట కోతకు వచ్చే కీలక సమయంలో నీరు అందకపోతే వేలాదిమంది రైతులు సంవత్సరకాలం అంతా శ్రమ వృధా అవుతూ పూర్తిగా నష్టపోతున్నారని అన్నారు.రాబోయే వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకుంటే బోర్లు బావులు పూర్తిగా ఎండిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఇప్పటివరకు నీటి విడుదల చేయకపోవడం దురదృష్టకమని రిజర్వాయర్ ఉన్న చోటే రైతులు ఎండిపోతున్న పంటలను చూస్తూ నిలబడాల్సిన పరిస్థితి ఏర్పడిందని ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. ఇప్పటికైనా వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సిరిసిల్ల నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి జిల్లా యంత్రాంగం స్పందించి మల్కపేట్ రిజర్వాయర్ నుంచి చెరువులకు తక్షణమే నీటిని విడుదల చేసి శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. లేనియెడల ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని ఈ సందర్భంగా హెచ్చరించారు.

# వైరా 6,20 వార్డులోడిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నూతన సంవత్సర కానుకగా గోడ గడియాలు పంపిణీ





- ప్రతి ఒక్కరిని పలకరిస్తూ ఇంటింటికి తిరుగుతూ.. గోడ గడియారాలు ప్రజలకు అందజేసిన.. వైరా కాంగ్రెస్ పార్టీ నాయకులు

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 5 వైరా (అక్షరం న్యూస్)

తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నూతన సంవత్సర సంక్రాంతి కానుకగా జిల్లా ప్రజలకు అందిస్తున్న గడియారాలను

వైరా మున్సిపాలిటీల్లో 6, 20 వ వార్డులో నందు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు గోడ గడియారాలను వైరా ఎమ్మెల్యే మాలోతూ రాందాస్ నాయక్ నాయకత్వంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ, జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ వారి సహకారంతో వార్డు నందు ప్రతి గడపకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ లగడపాటి ప్రభాకర్, మాజీ వార్డు కౌన్సిలర్ లాగటపాటి లక్ష్మ రాజ్యం ఆధ్వర్యంలో ప్రజలకు అందించారు. అదేవిధంగా 20వ వార్డులో గడియారాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైరా మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శీలం నర్సిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుడా. కాపా మురళీకృష్ణ , వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పమ్మి అశోక్ , వీరంశెట్టి సీతారాములు , ధర్నా రాజశేఖర్, పొదిల హరినాథ్, తేజావత్ బాలమ్మ పువ్వాళ్ళ రాము, మిట్టపల్లి శ్రీను, గ్రంధి ప్రవీణు, రవి, వాంకుడోత్ బిక్య, గుగులోత్ లక్ష్మబాయి, గుగులోతు దుర్గ, గడసందుల దర్గయ్య, షేక్ రహీం (పండు), ధర్నా రాజశేఖర్ తేజావత్ రాము, దుగ్గిరాల నవీన్, సాయి, తెనాలి రాము, గూగుల్ విజయ్, బుచ్చిరామారావు , శ్యాంబాబు , రామకృష్ణ, శ్రీకాంత్ (ఆర్ సి) తదితరులు పాల్గొన్నారు.





## అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం

- కోరపల్లి, నాగం పేట గ్రామాల్లో చెక్ పోస్టు లు ఏర్పాటు.
- జమ్మికుంట పట్టణ సిఐ ఎస్ రామకృష్ణ



కరీంనగర్/జమ్మికుంట/జనవరి 05/అక్షరం న్యూస్: జమ్మికుంట మండల పరిధిలోని కోరపల్లి ,నాగంపేట గ్రామాలలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చెక్ పోస్ట్ ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చెక్ పోస్టులను పరిశీలించిన అనంతరం జమ్మికుంట పట్టణ సీఐ ఎస్ రామకృష్ణ మాట్లాడుతూ ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. మానేరు వాగు నుండి ప్రభుత్వ అనుమతి లేకుండా ఎవరు కూడా ఇసుకను తీయకూడదని అలాంటి చర్యలకు ఎవరు పాల్పడ్డా శాఖ పరమైన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

## గ్రామాభివృద్ధికి కృషి చేయాలి

పాత అంజనాపురం పాలకవర్గాన్ని సన్మానించిన టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగాసీతారాములు



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జనవరి 5 (అక్షరం న్యూస్)

సుజాతనగర్ : పాత అంజనాపురం సర్పంచ్ ఎట్టి నిర్మల, ఉప సర్పంచ్ స్వరూప రాణి, పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకరణ కార్యక్రమానికి హాజరయిన టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు. పాతఅంజనాపురం గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత అంజనాపురం నూతన సర్పంచ్ గా నిర్మలమ్మ ఎన్నికవ్వడం

పట్ల హర్ష వ్యక్తం చేశారు. నిర్మల గెలుపుకు గ్రామస్తులు కృషి చేయడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకుపోతూ అందరికి ఆదర్శంగా నిలవాలన్నారు.

# గోనె సోలమన్ రాజ్‌కు ప్రభుత్వం నామినేట్ కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇవ్వాలి





**ఏఐసీసీ రాష్ట్ర అధ్యక్షులు పీఅబశ్రీశ్రీఎనోష్ కుమార్**

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 5 /తల్లాడ (అక్షరం న్యూస్)

తెలంగాణ యునైటెడ్ క్రిస్టియన్ పాస్టర్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి క్రైస్తవ నాయకులు గోనె సోలమన్ రాజ్ కు ప్రభుత్వం నామినేట్ కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇవ్వాలని ఏఐసీసీ రాష్ట్ర అధ్యక్షులు పి ఎనోష్ కుమార్ అన్నారు. ఖమ్మం జిల్లా కల్లూరు మున్సిపాలిటీలో టీజీఎమ్ వర్షిప్ సెంటర్ నందు సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షులు పి ఎనోష్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ గోనె సాల్మన్ రాజు 1983 నుండి ఎన్ఎస్యుఐ నగర ప్రధాన కార్యదర్శిగా ప్రారంభమై కాంగ్రెస్ పార్టీలో అనేక పదవులను నిర్వహించి పార్టీకి పనిచేశారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో క్రైస్తవ సంఘ క్షమం కోసం పనిచేస్తున్న వ్యక్తి అని అన్నారు. ప్రభుత్వం వెంటనే గుర్తించి నామినేట్ పదవి ఇవ్వాలని కోరారు. క్రైస్తవ సమాజాన్ని ప్రేమించి ప్రభుత్వం క్రిస్మస్ పర్వదినం సందర్భంగా పాస్టర్స్ కు ప్రేమ విందు ఏర్పాటు చేయడంపై కృతజ్ఞతలు తెలిపారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా మందిర అలంకరణ కొరకు ప్రభుత్వం 30 వేల రూపాయలు ఇవ్వడంపై క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ కు, ప్రభుత్వమునకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ముగ్గురు తో నియోజకవర్గ కమిటీని,15 మందితో కూడిన మండల కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రేయర్ సెల్ జిల్లా అధ్యక్షులు టి నిర్మల్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్నాసి బాలరాజు మీడియా సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి డేవిడ్ రాజు,ఐదు మండలాల అధ్యక్షులు కార్యదర్శిలు పలువురు దైవజనులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609

## కేకే ఇన్ ఫ్రా డైరీ ను ఆవిష్కరించిన రాష్ట్ర మైనారిటీ నాయకులు డా. నయీమ్ ఖురేషి



భద్రాద్రి కొత్తగూడెం /కొత్తగూడెం / జనవరి 5 / అక్షరం న్యూస్ –:

ఖమ్మం కు చెందిన ప్రముఖ కన్స్ట్రక్షన్ కంపెనీ అధినేత, సామాజిక సేవకులు డాక్టర్ షేక్ ఖలీల్, డాక్టర్ షేక్ ఖాదర్ ఆధ్వర్యంలో రూపొందించిన డైరీని రాష్ట్ర మైనార్టీ నాయకులు డాక్టర్ నయీమ్ ఖురేషి, కేకే ఇన్ఫ్రాస్ట్రక్చర్ కు చెందిన షేక్ ఖాదర్, వసీమ్ తదితరులు సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం నయీమ్ ఖురేషి తో పాటు వక్తలు మాట్లాడుతూ కే కే ఇన్ఫ్రాస్ట్రక్చర్ దినదినాభివృద్ధి చెందాలని కోరారు. మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమం లో జర్నలిస్ట్ వహాబ్, జమీల్, ఉర్దూ ఘర్ కార్యదర్శి మహమ్మద్ షరీఫ్, జహీర్, ఆపిల్ డైగ్నోస్టిక్ సలీం, బాబుజని ఖాన్, జమాల్, అమీర్ ఖాద్రి ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

## న్యూ విధ డయాగ్నస్టిక్స్ ల్యాబ్‌ను ప్రారంభించిన రాష్ట్ర మైనారిటీ నాయకులు డా. నయీమ్ ఖురేషి..





భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / జనవరి 5/ అక్షరం న్యూస్ – : గణేష్ టెంపుల్ ఏరియాలో ఎండీ అష్రాఫ్ యొక్క న్యూ విధ దయాగ్నస్టిక్స్ రక్త పరీక్ష ల్యాబ్ వరుణ్ ఆర్థోపెడిక్ హాస్పిటల్ పైనా రెండో అంతస్తులో సోమవార డా. నయీమ్ ఖురేషి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వరుణ్ , డాక్టర్ రంగారావు ,డాక్టర్ కోటేశ్వరరావు , డా. షేక్ ఖాదర్, సీనియర్ జర్నలిస్టు వహాబ్ ,ఫాషన్ టైలర్స్ రహీం భాయ్, జమీల్, యే డబ్ల్యూ ఎస్ అధ్యక్షులు ఎండి అమీర్ ఖాద్రి, బాబు జాని ఖాన్, ఎండి జమాల్, మరియు ల్యాబ్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు....

## జనవరి 9 నుంచి మహిళా ప్రీమియర్ లీగ్ ప్రారంభం

**5 జట్ల మధ్య జరగనున్న 22 మ్యాచ్‌లు**

**ఆన్‌లైన్‌లో అమ్మకానికి అందుబాటులో టికెట్లు**



మహిళా ప్రీమియర్ లీగ్ నాల్గో ఎడిషన్ జనవరి 9 నుంచి ఫిబ్రవరి 5 వరకు జరుగుతుంది. 5 జట్ల మధ్య మొత్తం 22 మ్యాచ్‌లు నవీ ముంబైలోని పాటిల్ స్టేడియం, వడోదరలోని బరోడా క్రికెట్ అసోసియేషన్ స్టేడియంలో జరుగుతాయి. మ్యాచ్ టికెట్లు ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉన్నాయి, ధర కేవలం 100 రూపాయల నుంచి ప్రారంభమవుతుంది. మహిళా ప్రీమియర్ లీగ్ 2026 షెడ్యూల్ నవంబర్ 29న విడుదలైంది. మొదటి మ్యాచ్ జనవరి 9న డిఫెండింగ్ ఛాంపియన్ ముంబై ఇండియన్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మధ్య నవీ ముంబైలో జరుగుతుంది. ఆ తర్వాత జనవరి 10న డబుల్ హెడర్ ఉంది. మొదటి మ్యాచ్ యూపీ వారియర్స్, గుజరాత్ జెయింట్స్ మధ్య, రెండో మ్యాచ్ ముంబై ఇండియన్స్, ఢిల్లీ క్యాపిటల్స్ మధ్య జరుగుతుంది. అన్ని మ్యాచ్‌ల టికెట్లు 100 రూపాయల నుంచి ప్రారంభమవుతాయి. మహిళా ప్రీమియర్ లీగ్ అధికారిక వెబ్‌సైట్ లేదా డిస్ట్రిక్ట్ బై జోమాటో వెబ్‌సైట్ , యాప్‌లో టికెట్లను బుక్ చేసుకోవచ్చు.వార్త రాసే సమయానికి, కేవలం 100 రూపాయల ధర గల టికెట్లు మాత్రమే ఆన్‌లైన్‌లో అమ్మకానికి అందుబాటులో ఉన్నాయి. ముందుగా మహిళా ప్రీమియర్ లీగ్ వెబ్‌సైట్ లేదా డిస్ట్రిక్ట్ బై జోమాటో వెబ్‌సైట్‌కి వెళ్లండి. మీకు టికెట్ల విభాగం కనిపిస్తుంది,

# కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరెయ్యాలి...ఎంపీ రఘురామిరెడ్డి





## ఎంపీ రఘురామిరెడ్డి ఆధ్వర్యంలో కొత్తగూడెంలో బారీ చేరికలు.

భద్రాద్రి కొత్తగూడెం /కొత్తగూడెం / జనవరి 5 / అక్షరం న్యూస్ – :

కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మూడు రంగుల జెండా ఎగురవేయాలని ఖమ్మం ఎంపీ రఘురామిరెడ్డి కోరారు. సోమవారం కొత్తగూడెంలోని 14వ, 19వ, 30వ, 29వ, 55వ, 56వ, 58వ, 59వ డివిజన్ల లోని వివిధ ప్రాంతాలలో మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల సన్నాహక సమావేశాలలో భాగంగా ఎంపీ సమక్షంలో రామవరంలోని 15వ డివిజన్ లో యువనాయకుడు రావుల సాయి కాగ్రెస్ పార్టీలో చేరారు. సాయికి ఎంపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ యువత రాజకీయాల్లోకి రావాలని, నిస్వార్థంగా సేవ చేయాలని, ప్రజల మెప్పు పొందేలా శ్రమించాలన్నారు.

త్వరలో జరిగే మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను తప్పక గెలిపించాలని పిలుపునిచ్చారు. అందులో భాగంగా కొత్తగూడెం వ్యాప్తంగా అన్ని డివిజన్లో సన్నాక సమావేశాలు నిర్వహించి కాంగ్రెస్ కార్యకర్తలను దిశా నిర్దేశం చేయాలని నాయకులను కోరారు. ప్రజా పాలనలో ప్రభుత్వం అందిస్తున్న ఫలాలను ప్రజల వద్దకు తీసుకువెళ్లాలన్నారు. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ మెరుగైన ఫలితాలు సాధించడంలో కార్యకర్తలు, నాయకులు చేసిన కృషి అభినందనీయమని కొనియాడారు. అదే జోషతో రానున్న మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో భద్రాద్రి జిల్లా కాంగ్రెస్ పార్టీ వశం కావాలని ఆకాంక్షించారు.

ఈ సమావేశంలో టీపీసీసీ జనరల్ సెక్రటరీ నగసితరాములు, జిల్లా అధ్యక్షురాలు దేవి ప్రసన్న, మాజీ జెడ్పి చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్ రావు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కోనేరు సత్యనారాయణ, ఆళ్ళ మురళి, నాయకులు ఐ ఎన్ టీ యు సి వైస్ ప్రెసిడెంట్ రజాక్, మండే వీరహనుమంతురావు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# విదేశాల్లో రాజాసాబ్ మేనియా

**విడుదలకు ముందే భారీగా టిక్కెట్ల అమ్మకాలు**



ప్రభాస్ హీరోగా,దర్శకుడు మారుతి దర్శకత్వంలో తెరకెక్కిన భారీ చిత్రం 'ది రాజాసాబ్' ఇప్పటికే బాక్సాఫీస్ వద్ద సంచలనాలకి సంబంధించిన సంకేతాలు ఇస్తోంది. సంక్రాంతి కానుకగా జనవరి 9న ప్రపంచవ్యాప్తంగా విడుదలకు సిద్ధమవుతున్న ఈ మూవీకి విదేశీ మార్కెట్లలో అడ్వాన్స్ బుకింగ్‌లు బలంగా ప్రారంభమయ్యాయి. ప్రభాస్ క్రేజ్‌కు మరోసారి నిదర్శనంగా, ఉత్తర అమెరికాలో ఇప్పటివరకు 17,500కు పైగా టిక్కెట్లు అమ్ముడయ్యాయి. అలాగే యూకే మార్కెట్‌లో కూడా 17,500కు పైగా ప్రీ-సేల్స్ నమోదు కావడం విశేషం. 2026 జనవరి 8న ప్రారంభమయ్యే ప్రీమియర్ షోలకే ఇంత భారీ స్పందన రావడం, సినిమా ఓవర్సీస్‌లో బలమైన ఓపెనింగ్ రాబోతుందనే సంకేతాలను ఇస్తోంది. దర్శకుడు మారుతి ఈ సినిమాను దాదాపు మూడేళ్ల పాటు శ్రమించి తెరకెక్కించినట్టు సమాచారం. పూర్తి స్థాయి ఎంటర్‌టైన్‌మెంట్, కామెడీ, ఫ్యామిలీ ఎలిమెంట్స్‌తో పాటు ప్రభాస్‌ను సరికొత్తగా చూపించాలనే లక్ష్యంతో ఈ సినిమా రూపొందించబడింది. 'బాహుబలి', 'సలార్' లాంటి ఇంటెన్స్ పాత్రల తర్వాత ప్రభాస్‌ను లైట్ హార్టెడ్, ఫుల్ ఎంటర్‌టైనర్‌లో చూడాలన్న అభిమానుల ఆశలను 'ది రాజాసాబ్' తీర్చబోతుందనే అంచనాలు ఉన్నాయి.




పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీ.జి. విశ్వప్రసాద్ ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ కథానాయికలుగా నటిస్తుండగా, బాలీవుడ్ స్టార్ సంజయ్ దత్ కీలక పాత్రలో కనిపించనున్నారు. 'ది రాజాసాబ్' సినిమాను తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళం భాషల్లో ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నారు. పాన్ ఇండియా స్థాయిలో ప్రభాస్‌కు ఉన్న మార్కెట్‌ను పూర్తిగా వినియోగించుకునేలా మేకర్స్ రిలీజ్ ఎ÷-లాన్ చేస్తున్నారు. మొత్తానికి, అడ్వాన్స్ బుకింగ్‌లతోనే ఓవర్సీస్‌లో హీట్ పెంచుతున్న 'ది రాజాసాబ్'? సంక్రాంతి రేసులో పెద్ద బ్లాక్‌బస్టర్‌గా నిలుస్తుందా లేదా అన్నది ఆసక్తికరంగా మారింది. ప్రభాస్ అభిమానులు మాత్రం ఈ సినిమాతో మరోసారి బాక్సాఫీస్ షేక్ అవుతుందని గట్టిగా నమ్ముతున్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609